సాక్షి అనకాపల్లి

శుక్రవారం । 22 । మార్చి । 2024



అప్పన్నకు ఏకాదశి ఆర్జిత సేవలు

ఏకాదశిని పురస్కరించుకుని సింహాచలేశునికి గురువారం స్వర్ణ తులసీ దళార్చన, 108 స్వర్ణ సంపెంగలతో పూజ చేశారు.



మన్యంలో దట్టంగా పొగమంచు

పాడేరు: వేసవిలోనూ మన్యం శీతాకాలాన్ని తలపిస్తోంది. బుధవారం అర్ధరాత్రి నుంచి పొగమంచు బాగా కురిసింది.

రంజాన్ వేళలు

అనకాపల్లి	ఇఫ్తార్ (శుక్ర)	సహర్ (శని)
అనకాపల్లి	6.12	4.45
నర్సీపట్నం	6.15	4.44

న్యూస్‌రీల్

కల్యాణ శ్రీనివాసం



స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న అర్చక స్వాములు

కమనీయం.. రమణీయం.. వెంకన్న కల్యాణం. ఉపమాకలో బ్రహ్మాండనాయకుని వార్షిక కల్యాణం బుధవారం అర్ధరాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. దేవదేవుని తిరుకల్యాణం తిలకించేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఎదురు సన్నాహ మహోత్సవం, రథోత్సవం జరిపిన అనంతరం శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో వేంకటేశుని పరిణయాన్ని కన్నులపండువగా నిర్వహించారు. టీటీడీ అత్యంత ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు తనివితీరా స్వామిని దర్శించి పులకించిపోయారు.

IIలో

హోంగార్డు కుటుంబానికి సహచరుల సాయం



లక్ష్మికి చెక్కు అందిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి: జిల్లాలోని చోడవరం పీఎస్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డు సీహెచ్ సింహాచలంనాయుడి భార్య లక్ష్మికి ఉమ్మడి జిల్లా హోంగార్డుల ఒక్క రోజు అలవెన్స్ రూ.3 లక్షల 91 వేల 920లను జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ గురువారం అందించారు. ఉమ్మడి విశాఖలో హోంగార్డు విధి నిర్వహణలో మరణించిన, పదవీ విరమణ పొందిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పనిచేస్తున్న హోంగార్డులు వారికి వచ్చే ఒక రోజు అలవెన్స్‌ను ఆర్థిక సాయంగా అందిస్తున్నారు. అందులో భాగంగానే తన కార్యాలయంలో మృతుని భార్యతకు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్పీ అందించారు. తమ సహచరుల కోసం స్వచ్ఛందంగా ఇలాంటి వితరణ చేస్తున్న హోంగార్డుల్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇక్కడ సిద్ధం అక్కడ గందరగోళం



- ఇప్పటికే అన్ని సీట్లను ఖరారు చేసిన అధికార పక్షం
- ప్రచారంలోనూ దూకుడు పెంచిన అభ్యర్థులు
- పలుచోట్ల అభ్యర్థులను ప్రకటించలేకపోతున్న కూటమి నేతలు
- ఓటమి భయంతో మీనమేషాలు
- మరోపక్క పొత్తులపై మిత్రుల కత్తులు
- విభేదాలతో వీధికెక్కుతున్న అసంతృప్తులు

సాక్షి, విశాఖపట్నం : విజయంపై ధీమాతో ఉన్న అధికార వైఎస్సార్ సీపీ .. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పటికే అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించింది. ఒక్క అనకాపల్లి లోక్‌సభ సీటు మినహా మిగిలిన అన్ని స్థానాల జాబితానూ విడుదల చేసింది. దీంతో ఆయా అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆ పార్టీ క్యాడరు కూడా ఊరు వాడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వైఎస్సార్ సీపీ జెండాలను రెపరెపలాడిస్తున్నారు. అయితే ఓటమి భయం వెంటాడుతున్న ప్రతిపక్ష కూటమి టీడీపీ, జనసేన, బీజేపీలు తమ ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతున్నాయి. తూతూ మంత్రంగా కొద్దిమంది పేర్లను మాత్రమే ప్రకటించి, మిగతా వారి పేర్లు వెల్లడించడానికి మీనమేషాలు లెక్కిస్తున్నాయి. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో 16 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాలున్నాయి. వీటిలో కూటమి పార్టీలు ఇప్పటివరకు అనకాపల్లి (జనసేన), నర్సీపట్నం, పాయకరావుపేట, మాడుగుల, విశాఖ తూర్పు, పశ్చిమ, గాజువాక, అరకు, రంపచోడవరం (టీడీపీ) అసెంబ్లీ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేశారు. మిగిలిన స్థానాల్లో (యలమంచిలి, పెందుర్తి, విశాఖ దక్షిణ, ఉత్తర, భీమిలి, పాడేరు) ఎవరిని నిలబెట్టాలో తేల్చుకోలేని గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. జనసేనకు సంబంధించి ఇప్పటివరకు ఒక్క అనకాపల్లి అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే అధికారికంగా ప్రకటించారు. జనసేన నుంచి విశాఖ దక్షిణ, పెందుర్తి, యలమంచిలి స్థానాలు తమకు కేటాయించినట్టు ఆ సీట్లను ఆశిస్తున్న నాయకులే ప్రకటించుకున్నారు తప్ప అధికారిక ప్రకటన విడుదల కాలేదు.

లోక్‌సభ స్థానాల్లోనూ అదే పరిస్థితి

ఉమ్మడి విశాఖ జిల్లాలో మూడు లోక్‌సభ స్థానాల (విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)కు కూడా కూటమి నేతలు అభ్యర్థులను ఖరారు చేయలేకపోతున్నారు. విశాఖ లోక్‌సభ సీటు కోసం టీడీపీ నుంచి భరత్, బీజేపీ నుంచి జీవీఎల్ నరసింహారావు పోటీపడుతున్నారు. అనకాపల్లి నుంచి బీజేపీ తరపున సీఎం రమేష్, అరకు నుంచి కొత్తపల్లి గీతలు ఆశిస్తున్నారు. వీరిలో అనకాపల్లి సీఎం రమేష్‌కు, అరకు గీతకు కేటాయించారంటూ ప్రచారం జరుగుతుందే తప్ప అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ మూడు లోక్‌సభ స్థానాల అభ్యర్థులు ఎవరన్న దానిపై కూటమిలోనే పెద్ద గందరగోళం, అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. మరో యాభై రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. నాలుగు వారాల్లోపు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుంటే.. ఇంకా తమ కూటమి ఉమ్మడి అభ్యర్థులను తేల్చుకోలేక పోతున్నారంటూ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఆవేదన చెందుతున్నాయి.

పొత్తులపై కత్తులు

ఉమ్మడి విశాఖ జిల్లాలో కూటమి పార్టీలు ఇప్పటికే ప్రకటించిన చోట్ల అభ్యర్థులు, ఆశావహుల మధ్య రోజూ 'వార్' జరుగుతోంది.

- టీడీపీ మాడుగుల సీటును ఎన్ఆర్ఐ పైలా ప్రసాదరావుకు కేటాయించింది. ఈ సీటుపై ఆశలు పెట్టుకున్న అక్కడ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడులు ఏకమై పైలా అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గెలిచే వారికే సీటివ్వాలంటూ రోడ్డెక్కారు.
- చోడవరం కేఎస్ఎన్ఎస్ రాజుకు ఖరారు చేయగా, ఆ సీటును ఆశించిన టీడీపీ నేతలు మల్లునాయుడు, ఇన్‌చార్జి తాతయ్యబాబు, జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు నిరసన గళం వినిపిస్తున్నారు.
- పాయకరావుపేట టికెట్‌ను టీడీపీ అనితకు కేటాయించడాన్ని అక్కడ జనసేన ముఖ్య నేతలు అంగీకరించడం లేదు. ఆమెను ఓడిస్తామని ఒట్టేసి చెబుతున్నారు.
- అనకాపల్లి స్థానాన్ని జనసేనలో నిన్నగాక మొన్న చేరిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు ఇవ్వడాన్ని ఆ సీటును ఆశించి టీడీపీలో చేరిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జీర్ణించుకోలేకపోతున్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు అయితే ఆ పార్టీకే రాజీనామా చేశారు. మరికొంతమంది టీడీపీ నేతలు అసంతృప్తితో ఉన్నారు.
- విశాఖ దక్షిణ సీటును జనసేన నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఖరారైందన్న ప్రచారంతో ఆ నియోజకవర్గ జనసేన నాయకులు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. అక్కడ సీటుపై ఆశలు పెట్టుకున్న మహ్మద్ సాధిక్, డాక్టర్ మూగి శ్రీనివాసరావు, కందుల నాగరాజులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు.
- పెందుర్తి సీటు జనసేన నుంచి పంచకర్లకు ఖరారైందన్న ప్రచారంతో అక్కడ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. నియోజకవర్గంలో ఆయన తమ వర్గంతో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. తనకు సీటివ్వకపోతే పంచకర్లను ఓడించి తీరతామని తెగేసి చెబుతున్నారు.
- గాజువాకపై గంపెడాశలు పెట్టుకున్న జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావును కాదని టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావుకు కేటాయించడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయన పల్లాకు ఏ మేరకు సహకరిస్తారన్న దానిపై టీడీపీలోనూ అనుమానాలున్నాయి.
- టీడీపీకి అరకు సీటును సివేరి దొన్నుదొరకు ఖరారు చేయడంతో అక్కడ ఇన్‌చార్జి శివేరి అబ్రహం ఆగ్రహంతో ఉన్నారు. ఇండిపెండెంటుగా పోటీ చేసైనా దొన్నుదొరను ఓడిస్తానని శపథం చేశారు.
- రంపచోడవరం టీడీపీ టికెట్‌ను మిరియాల శిరీషకు కేటాయించడాన్ని అక్కడ మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, వెంకటేశ్వరరావు ససేమిరా అంటున్నారు. శిరీష అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు చేపడుతున్నారు.

ఇలా టీడీపీ–జనసేనల మధ్య పొత్తు ఉన్నా పలు స్థానాల్లో ఒకరంటే ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. బహిరంగంగా వీధికెక్కుతున్నారు.

నో వయెలెన్స్.. నో రీపోల్



సాక్షి ఇంటర్వ్యూ

- జిల్లాలో ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు
- డబ్బు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- 24 స్టాటిక్ చెక్‌పోస్టులు, 24 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 12 వీడియో సర్వైలెన్స్ టీంలు
- పాతనేరస్తులతో సహా 13,586 మందిపై బైండోవర్
- చెక్‌పోస్టు తనిఖీల్లో 46 కిలోల గంజాయి, 874.8 లీటర్ల లిక్కర్ సీజ్

సాక్షి, అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికలను హింసకు తావులేకుండా, రీ పోలింగ్ అవసరం రాకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసు ఉన్నతాధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా సరిహద్దుల్లో నిఘా పెంచారు. కొన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మురళీకృష్ణ గురువారం 'సాక్షి'తో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లో..

ఏజెన్సీ సరిహద్దు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

జిల్లాలోని 1,529 పోలింగ్ కేంద్రాల్లో 332 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయి. సరిహద్దు మండలాలైన నాతవరం, గొలుగొండ, చీడికాడ, దేవరాపల్లి పరిధిలోని కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాం. కేంద్ర పోలీస్ బలగం సీఏపీఎఫ్‌కు చెందిన 2 కంపెనీలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయి. వారితో అనకాపల్లి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో రూట్‌మార్చ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం ఫ్లాగ్ మార్చ్ జరుగుతోంది.

జిల్లా సరిహద్దులపైనా పటిష్ట నిఘా

ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు 24 ఎస్ఎస్‌టీ(స్టాటిక్ చెక్ పోస్ట్) బృందాలను ఏర్పాటు చేశాం. ఒక జీఎస్టీ సిబ్బందితో పాటు 5 నుంచి 6 గురు పోలీస్ సిబ్బంది 24 గంటలూ విధుల్లో ఉంటారు. 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తిరుగుతున్నాయి. ఒక్కో స్క్వాడ్‌లో ఒక రెవెన్యూ లేదా ఇతర విభాగానికి చెందిన అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగి, నలుగురు ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు, ఒక వీడియోగ్రాఫర్ ఉంటారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా చెక్ పోస్టులు ఏర్పాటుచేసినప్పటి నుంచి ఇప్పటి వరకూ తనిఖీల్లో 46 కిలోల గంజాయి, 874.8 లీటర్ల లిక్కర్ సీజ్ చేశాం. పాతనేరస్తులతో సహా 13,586 మందిపై బైండోవర్ నమోదుచేశాం. నిషేధిత, అనుమానం ఉన్న వాటన్నింటినీ సీజ్ చేస్తాం. ప్రజలు రూ.50 వేలకు మించి నగదు వెంట ఉంచుకోరాదు. తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకెళ్లాల్సి వస్తే తగిన ఆధారాలు వెంట ఉండాల్సిందే. పోలీసు వాహనాలతోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు జీపీఎస్, కెమెరాలతో కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశాం.

పోలీస్ టోల్‌ఫ్రీ నంబర్

పోలీసులకు సమాచారం అందించాలన్నా, ఫిర్యాదు చేయాలన్నా పోలీస్ కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 9440904229ను సంప్రదించవచ్చు. సామాజిక మాధ్యమాల ద్వారా అనకాపల్లి పోలీస్ వారిని సంప్రదించాలనుకునేవారు


ఎక్స్(ట్విటర్)	: https:// twitter.com/AKPPolice/
ఫేస్‌బుక్	: https://www.facebook.com/anakapallidistrictpolice/
ఇన్‌స్టాగ్రామ్	: https://www.instagram.com/anakapallidistrictpolice/
వాట్సప్ చానల్	: https://whatsapp.com/channel/0029VaPd1DQFsn0mOsuj2V1b లను అనుసరించవచ్చు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై చర్యలు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను, ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం. ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పోలీస్ నిఘా ఉంటుంది. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం. వాట్సప్, టెలిగ్రాం గ్రూపుల్లో తప్పుడు పోస్టులు చేస్తే దానికి అడ్మిన్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సభ్యులు హద్దుమీరి ప్రవర్తిస్తే వారిని గ్రూపు నుంచి తొలగించే బాధ్యత అడ్మిన్ తీసుకోవాలి. విద్వేషాలు రెచ్చగొట్టేలా, మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవు. ఫిర్యాదు చేసేవారు, వార్తలు ప్రచురించే వారు ఓసారి ఫ్యాక్ట్ చెక్ చేసుకుంటే మంచిది.



స్వయం ఉపాధికి తోడు



- జగనన్న తోడుతో చిరువ్యాపారుల జీవితాల్లో సంతోషాలు
- రూ.10 వేలు చొప్పున రుణాలు మంజూరు చేసిన ప్రభుత్వం
- టీడీపీ హయాంలో రాబందుల్లా పీక్కుతిన్న కాల్‌మనీ కేటుగాళ్లు

సాక్షి, విశాఖపట్నం, నర్సీపట్నం, కోటవురట్ల:

కష్టకాలంలో తోడుగా నిలుస్తున్న జగనన్న తోడు పథకం ఎందరో సామాన్యులకు అండగా నిలుస్తోంది. ఏడాదికి పది వేల రూపాయలు.. ఇది పెద్దోళ్లకు చిన్న మొత్తమే కావచ్చు గానీ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి కొండంత అండగా నిలుస్తుంది. అంత చిన్న మొత్తానికే అప్పు కోసం పరుగెత్తి.. తడిసి మోపెడు చేసుకొని చితికిన బతుకులెన్నో. తెలుగుదేశం హయాంలో వడ్డీ వ్యాపారంలా మొదలై.. సామాన్యుల పాలిట భస్మాసుర హస్తంలా మారిన కాల్‌మనీ వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. 'కాల్'యముళ్ల చేతిలో.. అరాచకాలకు గురైన బాధితుల చిట్టా ప్రతి జిల్లాలోనూ లక్షల్లో ఉంది. తవ్వేకొద్దీ వారి అక్రమాలు బయటపడ్డాయి. అధిక వడ్డీలకు రుణాలు ఇవ్వడమే కాకుండా.. తీసుకున్న అప్పు చెల్లించిన తర్వాత కూడా బాకీ ఉన్నారంటూ వేధింపులకు గురిచేసిన ఉదంతాలెన్నెన్నో.. మనిషి ఆర్థిక అవసరాలనే బలహీనతగా చేసుకుని.. వేలాది కుటుంబాలను రోడ్డున పడేసే వడ్డీ భూతాలు పీక్కుతిన్న పాపాల రోజులను ప్రజా సంకల్పయాత్రలో చూసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలించిపోయారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ భారం లేకుండా చిరు వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేశారు. చిరు వ్యాపారం చేస్తున్న వారు ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చేలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే జగనన్న తోడు.

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు.. రోజువారీ అవసరాల కోసం వడ్డీ వ్యాపారుల వద్ద చేయి చాచేవారు. 2014–19 మధ్య కాలంలో ఈ వడ్డీ బకాసురులు పేదల అవసరాలను బట్టి వందకు 5 నుంచి 10, 20, 30 రూపాయలు సైతం వడ్డీగా వసూలు చేసేవారు. 10 వేలు అప్పు కావాలంటే 9 వేలు ఇచ్చేవారు. సాయంత్రం సరికి 500 రూపాయల వడ్డీ వారి చేతిలో పెట్టాల్సిందే. లక్ష కావాలంటే 75 వేల రూపాయలిచ్చేవారు. 10 నెలల్లో మొత్తం లక్ష రూపాయలు చెల్లించాలి. గడువు దాటితే.. రోజుకు వెయ్యి రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉండేది. ఉదయం లక్ష రూపాయలు అప్పిచ్చారంటే... రాత్రయ్యే సరికి వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వడ్డీ కట్టాల్సిందేనంటూ నిరుపేదలను నరకం చూపించేవారు. 2019 నుంచి ఆ దుర్భర పరిస్థితి పూర్తిగా దూరమైంది. వడ్డీ వ్యాపారుల విష వలయంలో చిక్కుకోకుండా.. చిరువ్యాపారులకు చేయూతనందించేలా వడ్డీలేని రుణాలను వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేసింది.

జగనన్న తోడుతో ఆదుకున్నారు



నా పేరు శ్యామల శాంత. మాది అల్లూరి జిల్లా చింతూరు గ్రామం. శబరిఒడ్డున జీవనం సాగిస్తున్నా. గతంలో నా భర్త మృతి చెందాడు. ఒక కుమార్తెకు వివాహం చేయగా, రెండో కుమార్తెతో కలసి సంతల్లో చిన్నపాటి కూరగాయల వ్యాపారం చేస్తున్నా. జగనన్న తోడు ద్వారా ఏడాదికి రూ.10 వేలు వడ్డీలేని రుణం ఇవ్వడంతో చిన్నపాటి వ్యాపారంలో పెట్టుబడికి ఎంతో ఉపయోగంగా ఉంటోంది. గతంలో పెట్టుబడి కోసం బయట అప్పు తీసుకుంటే అధిక వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడాల్సి వచ్చేది. వచ్చిన రాబడిలో అప్పులు తీర్చడానికే సరిపోయేది. ప్రస్తుతం జగనన్న తోడు రుణం ఇచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. ఆయన రుణం తీర్చుకోలేనిది.

జగనన్న తోడు ఇలా...

విశాఖ జిల్లాలో లబ్ధిదారులు	56,537	
అందించిన మొత్తం రూ.	82.81	కోట్లు
అనకాపల్లి జిల్లాలో లబ్ధిదారులు	1,30,370	
అందించిన మొత్తం రూ.	132.47	కోట్లు
అల్లూరి జిల్లాలో లబ్ధిదారులు	3,180	
అందించిన మొత్తం రూ.	24.96	కోట్లు

ఎనిమిది విడతల్లో...

చిన్న చిన్న దుకాణాలు నడిపేవారు, కూరగాయల వ్యాపారులు, పండ్లు, ఆహారపదార్థాలు అమ్ముకుని జీవించేవారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు, గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారు వారి కాళ్లమీద వారు నిలదొక్కుకునేలా జగనన్న తోడు పథకం కింద ఆర్థిక చేయూతనిచ్చింది. ఒక్కొక్కరికీ ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందజేసింది. రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకూ వడ్డీలేని రుణం అందించింది. వడ్డీని సైతం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వమే జమ చేసింది. ఇలా ఇప్పటి వరకు 8 విడతల్లో రుణాలు అందజేసింది.

జగన్ బాబు సల్లగుండాల



నా పేరు కోటిపల్లి నాగరత్నం, మాది బోడపాలెం గేమం. కోటవురట్ల మండలం. నేను కిరాణా వేపారం సేత్తన్నాను. వేపారం కోసం ఏటా వడ్డీకి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టేదాన్ని. అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టడం వల్ల నాభం వచ్చినా ఆళ్ల అప్పులు తీర్చడానికే సరిపోయేది. పడిన కట్టం అంతా వడ్డీకే పోయేది. అప్పుల్లో కూరుకుపోడమే తప్ప పడిన కట్టానికి ఫలితమే లేకుండాపోయింది. ఐదేళ్లుగా నా పరిస్థితి బాగుంది. జగనన్న తోడు సంక్షేమ పథకం ఆదుకుంది. ఏటా రూ.10 వేలు అప్పు ఇత్తన్నారు. వడ్డీ లేకుండా ఇవ్వడం వల్ల లాభాలు మిగులుతున్నాయి. అప్పులోళ్ల బాధ నేదు. జగనన్న తోడు పెట్టుబడితో ధైర్యంగా వేపారం చేసుకుంటున్నాను. నా కుటుంబం కోసం పతీ ఏటా కొంత డబ్బులు పక్కన పెడుతున్నాను. మాలాంటి చిన్న వేపారాలు చేసేటోళ్లకు జగనన్న తోడు ఎంతో ఆదుకుంటోంది. జగన్‌బాబు సల్లగుండాల.

కష్టకాలంలో తోడుగా..



నా పేరు షేక్ వేణు. మాది నర్సీపట్నంలో శారదానగర్. మాది చాలా పేద కుటుంబం. మా ఆయన హోటల్‌లో పనిచేసేవాడు. మెప్మా అధికారులు జగనన్న తోడు పథకం ద్వారా నర్సీపట్నం ఎస్‌బీఐ–ఏడీబీ బ్రాంచ్‌లో రూ.10 వేల రుణం ఇప్పించారు. ఆ పది వేలతో అదే బ్యాంక్‌కు ఎదురుగా మెయిన్ రోడ్డు పక్కన టీ దుకాణం ఏర్పాటు చేసుకున్నాను. టీ అమ్మకం ద్వారా రోజుకు రూ.600 నుంచి రూ.700 వరకు ఆదాయం సమకూరుతుంది. పెట్టుబడి పోగా రూ.400 వరకు మిగులుతుంది. అదివరకు నా భర్త పనికి వెళ్తేనే కానీ ఇల్లు గడిచేది కాదు. జగనన్న తోడు రుణంతో పెట్టుకున్న టీ దుకాణం కడుపు నింపుతోంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏడాదికి రూ.18,750 అందుకుంటున్నాను. ఈ సొమ్ముతో టీ స్టాల్‌తోపాటు అరటిపండ్ల దుకాణం పెట్టాను. ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో మా పాపకు పెళ్లి చేశాను.

పుత్ర శోకం.. తీరని శాపం

- నీటి తొట్టిలో పడి ఏడాదిన్నర బాలుడు మృతి
- వాలాబు శివారు కోడాపల్లిలో ప్రమాదం
- పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు



కుమారుడి మృతదేహం వద్ద విషాద వదనంతో తల్లి జానకి

దేవరాపల్లి: వాలాబు పంచాయతీ శివారు కోడాపల్లికి చెందిన ఏడాదిన్నర బాలుడు చెరుకు గణేష్ ప్రమాదశాత్తు నీటి తొట్టిలో పడి మృతి చెందాడు. అప్పటి వరకు తమ కళ్ల ముందే ఆడుతూ కనిపించిన కుమారుడు రెప్పపాటులో విగజీవిగా మారిపోవడంతో ఆ తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు. మృతుడి తల్లిదండ్రులు చెరుకు చంద్రరావు, జానకి చెప్పిన వివరాలు.. గురువారం చిన్న కుమారుడు గణేష్ ఇంటి బయట ఆడుకుంటుండగా తల్లిదండ్రులు ఇంట్లో పనులు చేసుకుంటున్నారు. కొద్ది సేపటి తర్వాత కుమారుడి కోసం బయటకు వచ్చి వెతకగా నీటి తొట్టిలో మునిగిపోయి ఉండటాన్ని గమనించారు. వెంటనే బయటకు తీసి ద్విచక్ర వాహనంపై దేవరాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ రాణి బాలుడికి వైద్య సేవలందించేందుకు ప్రయత్నిస్తుండగా ఆ బాలుడు మృతి చెందాడు. మధ్యాహ్నం వరకు తమ కళ్ల ముందే ఆడుతూ కనిపించిన కుమారుడు క్షణాల వ్యవధిలోనే మృతి చెందడాన్ని ఆ గిరిజన దంపతులు జీర్ణించుకోలేకపోతున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మృతితో పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు. వారు గుండెలవిసేలా బోరున విలపించిన తీరు హృదయాలను కలచివేసింది. కుమారుడి మృతదేహాన్ని స్వగ్రామంలోని ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

అంగరంగవైభవంగా వెంకన్న కల్యాణం

- ఉపమాకలో పులకించిన భక్తజనం



వడ్డాదిలో పూజలందుకున్న శ్రీదేవి, భూదేవి నడుమ వేంకటేశ్వరస్వామి



ఉపమాకలో సింహాద్రాచార్యులు ఇంటి వద్ద ఎదురు సన్నాహ మహోత్సవం సందర్భంగా పెళ్లిమాటల తంతును వివరిస్తున్న గాయత్రీదేవి

నక్కపల్లి: ఉపమాకలో బ్రహ్మాండనాయకుని వార్షిక కల్యాణం బుధవారం అర్ధరాత్రి అంగరంగవైభవంగా జరిగింది. దేవదేవుని తిరుకల్యాణం తిలకించేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. తిరుపతి, ఉపమాకలకు చెందిన అర్చక స్వాములు వేదపండితులు, గొట్టుముక్కల వరప్రసాద్, సంకర్షన పల్లి కృష్ణమాచార్యులు, పీవీ శేషాచార్యులు ఈ కల్యాణ ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణానికి ముందుగా ఉపమాకకు చెందిన సింహాద్రాచార్యుల ఇంటి వద్ద స్వర్ణాలంకరణ భూషితుడైన వేంకటేశ్వరస్వామిని ఇత్తడి గరుడ వాహనంపైన, పట్టువస్త్రాలు బంగారు ఆభరణాలతో ముస్తాబైన, శ్రీదేవి, భూదేవిని శేషవాహనంపైన ఎదురెదురుగా ఉంచి పెళ్లి మాటల తంతును నిర్వహించారు. స్వామివారి గొప్పతనాన్ని, గుణగణాలను, సౌశీల్యాన్ని, అమ్మవార్ల గుణగణాలను ప్రముఖ తెలుగు పండితురాలు డాక్టర్ వేదాల గాయత్రీ దేవి భక్తుల కళ్లకు కట్టినట్టు వివరించారు. రథోత్సవం అనంతరం కల్యాణతంతు ప్రారంభమైంది. స్వామివారికి టీటీడీ తరపున అధికారులు పట్టవస్త్రాలు సమర్పించారు.

నర్సీపట్నం డీఎస్పీ మోహన్ పర్యవేక్షణలో నక్కపల్లి.పాయకరావుపేట, అడ్డురోడ్డు సీఐ విజయ్‌కుమార్, అప్పలరాజు, అప్పన్నల ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

వడ్డాదిలో కనుల పండువలా కల్యాణోత్సవాలు

బుచ్చెయ్యపేట : ప్రసిద్ధి చెందిన వడ్డాది వేంకటేశ్వరస్వామి 151వ కల్యాణ మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు స్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి పెద్దేరు నదిలో స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పలువురు భక్తులు గోవింద నామస్మరణతో ప్రత్యేక భజనలు చేశారు. స్థానిక వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు భోజన వసతి కల్పించారు. మూడోరోజు శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలతో గజ, గరుడ వాహనాలపై తిరువీధి ఉత్సవం నిర్వహిస్తామని దేవస్థానం ఈవో శర్మ తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరికలు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



వైఎస్సార్‌సీపీలో చేరిన వారిని పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కంబాల జోగులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కన్నబాబు



వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన ద్వారకానగర్ వాసులతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

- వేర్వేరు కార్యక్రమాల్లో వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యేలు గణేష్, కంబాల జోగులు, కన్నబాబు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధి పెదబొడ్డేపల్లి 10వ వార్డుకు చెందిన 26 టీడీపీ కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారంతా ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. వార్డు ఇన్‌ఛార్జి చీటీల రాము, రాధాకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కనకదుర్గ దేవస్థానం చైర్మన్ వికాస్ సతీష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 30 కుటుంబాలు

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పెన్నిధి అని పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గజపతినగరం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన మత్స్యకారులు 30 కుటుంబాలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే కంబాల జోగులు పార్టీ కండువాలను వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో ఏడిద సింహాచలం, సీలి సునీల్, గోసల పెంటయ్య, గోసల శ్రీను, బుర్రె తాతాజీ తదితర కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథాప్రకారం అమలు జరగాలంటే మనందరం మరలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్నే గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.10 వేలు, నష్టపోయిన మత్స్యకారులకు బీమా రూ.10 లక్షలు, చేపల వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, మాజీ మండల అధ్యక్షుడు బాబూరావు, సర్పంచ్ అమ్మాజీ, ఎంపీటీసీ మరిణమ్మ, ఎంఎల్‌ఓ కాకాడ కృష్ణ, పార్టీ బీసీ సెల్ కార్యదర్శి యజ్జల అన్నవరం, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోవిందు, నూకరాజు, త్రినాథ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ద్వారకానగర్ వాసుల మద్దతు

చోడవరం : వైఎస్సార్‌సీపీకి రోజురోజుకీ అన్ని వర్గాల మద్దతు పెరుగుతోంది. చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గెలుపునకు కృషి చేసేందుకు పెద్దసంఖ్యలో యువకులు ముందుకు వస్తున్నారు. చోడవరం పట్టణ శివారు ద్వారకానగర్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యే కార్యాలయానికి గురువారం వచ్చి ధర్మశ్రీకి మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు, తామంతా ఆకర్షితులై ఎమ్మెల్యే ధర్మశ్రీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ చోడవరం ద్వారకానగర్‌ను ఎవరూ పట్టించుకోలేదని, ధర్మశ్రీ ఎమ్మెల్యే అయ్యాక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ద్వారకానగర్‌కు రోడ్లు, కాల్వలు, వీధి లైట్లు, ఇంటింటి కుళాయిలు వచ్చాయని వారంతా ఆనందం వ్యక్తం చేశారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ధర్మశ్రీ ఆహ్వానించారు. ద్వారకానగర్ నుంచి వచ్చిన వారిలో మరియమ్మ ఆధ్వర్యంలో సిగాల రాజు, ఎస్.చిరంజీవి, డి.శ్రీరామూర్తి, సిహెచ్. శేషు, ఎస్.బాబు, నూకరత్నం, ఏసుబాబు, ఎస్.కుమారి ఉన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

రాంబిల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జననేత జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు)అన్నారు. రాంబిల్లిలో గల ఆయన స్వగృహంలో గురువారం కొత్తపట్నం గ్రామం టీడీపీకి చెందిన 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీకి చెందిన సూరాడ నూకన్న, సూరాడ తాతీలు, ఎరిపిల్లి దేవుడు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న జగనన్నకు అండగా నిలవాలన్నారు. చంద్రబాబు మాయమాటలు చెప్పి పొత్తులతో ఎన్నికలకు వస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

సత్తా చాటిన మారుమూల గ్రామ యువకుడు

- తొలుత సచివాలయ కార్యదర్శిగా ఎంపిక
- అనంతరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా..



సాయి రమేష్‌ను అభినందిస్తున్న ఎంపీడీవో రాంబాబు

నాతవరం : గ్రామ పంచాయతీ గ్రేడ్ 5 కార్యదర్శిగా పని చేస్తున్న చేబ్రోలు సాయి రమేష్ అసిస్టెంటు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. మండలంలో ఎం.బి.పట్నం పంచాయతీ శివారు ఎ.శరభవరం గ్రామానికి చెందిన సాయి రమేష్ మొదట సచివాలయ కార్యదర్శిగా 2019లో ఎంపికయ్యారు. ఇటీవల పదోన్నతి లభించి ఎ.పి.పురం పంచాయతీకి గ్రేడ్ 5 కార్యదర్శిగా నియమితులయ్యారు. అనంతరం ఏపీపీఎస్సీ పరీక్షలు రాసి జోన్ వన్ నుంచి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరుగా ఎంపికయ్యారు. సాయి రమేష్‌ను గురువారం ఎంపీడీవో జాగారపు రాంబాబు, సహచర పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అభినందించారు. సాయి రమేష్ తండ్రి రాంబాబు నర్సీపట్నం డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. గత ఏడాది అతని చెల్లెలు నీట్‌లో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకు సాధించింది. అన్నాచెల్లెళ్లు గ్రామానికి వన్నె తేవడంతో గ్రామస్తులు అభినందించారు. మండలంలో మొట్టమొదటి అసిస్టెంటు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన రికార్డు సాయి రమేష్‌కు దక్కింది.

మాడుగుల టీడీపీలో నిరసన



కె.కోటపాడులో నిరసన కార్యక్రమంలో మండల టీడీపీ శ్రేణులు

కె.కోటపాడు : మాడుగుల నియోజకవర్గంలో టీడీపీలో నిరసన జ్వాలలు చెలరేగాయి. పార్టీ అసెంబ్లీ అభ్యర్థిపై నిర్ణయాన్ని అధిష్టానం పునఃపరిశీలన చేయాలని, గెలిచే అభ్యర్థికే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం కె.కోటపాడులో నిరసన తెలిపారు. సంతబయలు వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాలు చేస్తూ, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పార్టీ ఇన్‌చార్జ్ పీవీజీ కుమార్ అండగా నిలిచారన్నారు. కార్యకర్తల మనోభావాలను గుర్తించి పార్టీ అధిష్టానం మాడుగుల టీడీపీ టికెట్‌పై పునరాలోచన చేయాలని మర్రివలస మాజీ సర్పంచ్ సీమసురు రమణ అన్నారు. నిరసనలో చౌడువాడ సర్పంచ్ ఎరుకునాయుడు, నరసింహమూర్తి, వెలగల జగదీష్, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో ఒకరికి గాయాలు



నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోవింద్

రావికమతం : చింత చెట్టెక్కి చింత బొట్టలు దులిపే క్రమంలో మేడివాడ గ్రామానికి చెందిన బండారు గోవింద్ తేనెటీగల దాడికి గురయ్యాడు. ఆయనను బంధువులు హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గురువారం మధ్యాహ్నం తన పొలంలోని చింత చెట్టెక్కి బొట్టలు దులుపుతుండగా అక్కడే ఉన్న తేనెపట్టుపై ఈగలు గోవింద్‌పై దాడి చేయడంతో గోవింద్ చెట్టుపై నుంచి దూకి పరుగులు తీశాడు. తేనెటీగలు వెంటాడి మరీ కరిచి తీవ్రగాయాల పాల్జేశాయి. గోవింద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పరామర్శకు వచ్చి.. మృత్యు ఊబిలో చిక్కి



మృతుడు పెంటకోట యుగంధర్



విషమపరిస్థితిలో ఉన్న రామకృష్ణను 108లో తరలిస్తున్న దృశ్యం

- శారదా నదిలో మునిగి ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

చోడవరం రూరల్: అనకాపల్లి జిల్లా మాడుగుల లోని బంధువులను పరామర్శించడానికి వెళ్లి వస్తూ చోడవరం మండలం గోవాడ దరి శారదానదిలో స్నానానికని దిగి ఒకరు ప్రాణం కోల్పోగా, మరొకరు ప్రాణాలమీదికి తెచ్చుకున్న ఉదంతమిది. లోతుతెలియని నది నీటిలోకి దిగి ఊపిరాడక నీట మునిగిపోతున్న సహచరుడిని రక్షించే ప్రయత్నంలో తన ప్రాణాల మీదికి రావడంతో వేసే చావుకేకలకు సమీపంలోని వారు స్పందించడంతో కొన ఊపిరితో ఒకరు బయట పడ్డారు. నీట మునిగిన మరొకరి మృతదేహాన్ని అగ్నిమాపక దళ సిబ్బంది వెలికితీశారు. ఈ విషాద ఘటనలో విశాఖపట్నం జిల్లా గాజువాక దరి పెదగంట్యాడ మండలం దయాళ్‌నగర్‌లో నివసిస్తున్న పెంటకోట కొండబాబు కుమారుడు యుగంధర్(31) మృతి చెందగా, అదే ప్రాంతానికి చెందిన భీశెట్టి రామునాయుడు కుమారుడు రామకృష్ణ (27) అపస్మారక స్థితిలో అనకాపల్లి ఎన్టీయార్ ఆస్పత్రికి తరలించారు. చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాలివి. దయాళ్‌నగర్ నివాసులైన యుగంధర్, రామకృష్ణ గురువారం ఉదయం మాడుగులలో బంధువులను పరామర్శించడానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో గోవాడ వద్ద శారదా నదిలోకి దిగారు. లోతు తెలియని నదిలో యుగంధర్ గల్లంతు కావడంతో రక్షించేందుకు రామకృష్ణ ప్రయత్నించగా అతడు కూడా నీటమునగడంతో కేకలు వేశాడు. సమీపంలోని స్థానికులు వచ్చి అతడిని నది ఒడ్డుకు లాగారు. అతడిని తక్షణం 108 వాహనంలో చోడవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం ఎన్టీయార్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రానికి ప్రమాద సమాచారం అందడంతో యుగంధర్ కోసం చేసిన గాలింపులో అతడి మృతదేహం లభ్యమయ్యింది. మృతుడి తల్లి వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని అనకాపల్లి ఆస్పత్రికి తరలించారు. కాగా చావు నుంచి తృటిలో రక్షించబడిన రామకృష్ణ అనకాపల్లి ఆస్పత్రిలో కోలుకుంటున్నట్టు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

ఆర్వోను కలిసిన అయ్యన్న

నర్సీపట్నం : నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాంను గురువారం మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కలిసారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబంధనలను అన్ని పార్టీల వారికి తెలియజేయాలని రిటర్నింగ్ అధికారిని కోరారు. గతంలో మైక్ పర్మిషన్ 30 రోజులకొకసారి ఇచ్చేవారని, ప్రస్తుతం ఏ రోజుకు ఆరోజు తీసుకోవాలంటున్నారని, దీని వల్ల ఇబ్బంది పడుతున్నామని అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ విషయంలో ఎలాంటి మార్పులేదని, 30 రోజులకు పర్మిషన్ ఇస్తున్నామని రిటర్నింగ్ అధికారి తెలిపారు. గ్రామాల్లో వెళ్లినప్పుడు అక్కడ లోకల్ పోలీసు వారికి పర్మిషన్‌కు అప్లయి చేస్తే సరిపోతుందని, ఆర్డీవో, ఎస్పీకి పర్మిషన్ కోసం అప్లయి చేయాలంటే ఇబ్బందిగా ఉందని అయ్యన్నపాత్రుడు రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో ఎలాంటి వెసులుబాటు లేదని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు.

ప్రియుడే హంతకుడు

- భవానీ హత్య కేసులో నిందితుడి అరెస్టు

మాడుగుల రూరల్ : మండలంలో లోవ పొన్నవోలు గ్రామంలో ఈ నెల 17వ తేదీన వివాహిత గంటమాల భవానీ హత్య కేసులో నిందితుడు చామంతుల మధు(27)ను గురువారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ పి. దామోదర్‌నాయుడు తెలిపారు. ఈ హత్య కేసులో ప్రేమికుడే హంతకుడని పోలీసులు తేల్చారు. వివరాలివి. భవానీకి దిబ్బూరు గ్రామానికి చెందిన చామంతుల మధు అనే యువకుడితో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం భవానీ భర్త ప్రకాష్‌కు తెలిసి భార్యభర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో తనను వివాహం చేసుకోవాలని మధును భవానీ పట్టుపట్టడంతో, భవానీని వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో మధు ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం అమెను సరుగుడు తోటలోకి తీసుకుని వెళ్లి హత్య చేశాడని ఎస్‌ఐ తెలిపారు. ఈ హత్య కేసును డీఎస్పీ ఎం.అప్పలరాజు, ఎ.కోడూరు సీఐ స్వామినాయుడు పూర్తి విచారణ చేసి, భవానీ హంతకుడు మధుయేనని నిర్ధారించారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు పంపించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైలు దిగి ట్రాక్ దాటుతుండగా...



మృతదేహాన్ని పరిశీలిస్తున్న తుని రైల్వే ఎస్‌ఐ షేక్ అబ్దుల్ మారూఫ్

యలమంచిలి రూరల్ : యలమంచిలి రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాం సమీపంలో రైలు ఢీకొని గురువారం ఓ వ్యక్తి మృతి చెందాడు. గురువారం ఉదయం ఇక్కడ స్టేషన్‌లో రైలు దిగి ట్రాక్ దాటుతున్న 56 ఏళ్ల వ్యక్తిని యలమంచిలి నుంచి తుని వైపు వేగంగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. వేకువజాము కావడంతో ఆ వ్యక్తి రైలు వస్తున్నట్టు గమనించలేకపోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్టు ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి తెలిపాడు. ప్రమాద సమాచారం అందుకున్న తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు ఎరుపు రంగు గడులతో ఉన్న హాఫ్ చేతుల చొక్కా, తెలుపురంగు చారల ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలియలేదని రైల్వే పోలీసులు చెప్పారు. శవపంచనామా, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో భద్రపరిచారు. మృతుని వివరాల కోసం తుని రైల్వే పోలీసులను 9494887786, 9490619020 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని రైల్వే పోలీసులు కోరారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సాక్షి
అనకాపల్లి
గురువారం । 21 । మార్చి । 2024



అకాల వర్షం
జిల్లాలో అకాల వర్షం కురిసింది. బుచ్చెయ్యపేటలో 5.9, కె.కోటపాడులో 4.7 సెం.మీల వర్షపాతం నమోదైంది.
8లో



వ్యవసాయంలో ఏఐ సాంకేతికత
విశాఖ: వ్యవసాయ రంగంలో ఆర్టిఫీషియల్ సాంకేతికతపై అమెరికాలో స్థిరపడిన డాక్టర్ అభిరామ్ సరస్వతి అవగాహన కల్పించారు.

రంజాన్ వేళలు
అనకాపల్లి
ఇఫ్తార్ (గురు) 6.12 సహర్ (శుక్ర) 4.46
నర్సీపట్నం
6.14 4.45

నేను.. నా ఇల్లు

అనకాపల్లి జిల్లా పరిధిలో **58,626** మందికి ఇళ్లు

పాయకరావుపేట నియోజకవర్గంలో **13,041** మందికి గృహయోగం

ఇళ్ల నిర్మాణానికి రూ.**1,055.27** కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం

ఇప్పటికే **18,738** మంది గృహ ప్రవేశాలు, తుది నిర్మాణ స్థాయిలో **36,029** ఇళ్లు







‘పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వడం అంటే.. కేవలం వారు తలదాచుకోడానికి గూడు కల్పించడమే కాదు.. సమాజంలో సగౌరవంగా తలెత్తుకొని బతికేలా ఆత్మవిశ్వాసాన్ని కల్పించడమే. అందుకే.. సొంత ఇల్లు పేదల ఆత్మ గౌరవానికి సూచిక. మన అక్కచెల్లెమ్మలకు ఒక అన్నగా ఇస్తున్న కానుకే ఈ జగనన్న ఇల్లు’
ఇదీ.. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బడుగుల ఆత్మ గౌరవానికి సోధాలుగా చెప్పుకునే ఇంటి గురించి చెప్పిన మాటలు.

‘ఒక సెంటు భూమిలో ఇల్లు కట్టిస్తామని జగన్ చెబుతున్నాడు. ఆ సెంటు భూమి బరియల్ గ్రౌండ్‌కి మాత్రమే ఉపయోగపడుతుంది. ఎవరైనా చనిపోతే అందులో పూడ్చడానికి మాత్రమే ఈ సెంటు భూమిని ఉపయోగించవచ్చు’
ఇవీ.. 40 ఏళ్ల సీనియర్ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు పేదల సోధాలపై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు.

నిజమే సెంటు స్థలంలో ఇల్లు చిన్నదే. కానీ.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబు.. ఎన్ని సెంట్ల స్థలాల్లో నిరుపేదలకు ఇళ్లు కట్టారో ఆయనకే ఎరుక.

జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ వివరాలు

నియోజకవర్గం	లేఅవుట్లు	కేటాయించిన ఇళ్లు	ప్రభుత్వ వ్యయం
అనకాపల్లి	82	11072	రూ.199.30 కోట్లు
మాడుగుల	97	8278	రూ.149.00 కోట్లు
పాయకరావుపేట	132	13041	రూ.234.74 కోట్లు
యలమంచిలి	100	7504	రూ.135.07 కోట్లు
చోడవరం	96	6907	రూ.124.33 కోట్లు
నర్సీపట్నం	139	8699	రూ.156.58 కోట్లు
సబ్బవరం, పరవాడ	36	3125	రూ.56.25 కోట్లు
మొత్తం	682	58,626	రూ.1,055.27కోట్లు

- సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం
- పేదలందరికీ ఇళ్లు పథకంతో మురిసిన జనం
- టీడీపీ హయాంలో ఒక్క ఇల్లూ ఇవ్వని చంద్రబాబు
- హుద్‌హుద్ ఇళ్ల పేరుతో పచ్చ నేతల దోపిడీ పర్వం

సాక్షి, అనకాపల్లి :

సొంత ఇల్లు... పేదల ఆత్మగౌరవ సూచిక. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇంటి స్థలం కాగితం చేతికివ్వడం అంటే ఆత్మగౌరవ పతాకాన్ని వారి చేతికిచ్చినట్లే. ఎందరో అభాగ్యుల దుర్భర జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘నవ రత్నాలు–పేదలందరికీ ఇళ్లు’పథకం వెలుగులు నింపుతోంది.

ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో 58,626 మంది మహిళల పేరిట ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మింపజేస్తోంది. ఇదంతా ఉచితమే. పేదల మీద భారం లేకుండా సొంత ఇంటి కలను నిజం చేసే బాధ్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వం వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది.

682 లే అవుట్లలో నిర్మాణాలు

అనకాపల్లి జిల్లాలో మొత్తం 682 లేఅవుట్లలో జగనన్న ఇళ్లు నిర్మిస్తున్నారు. 34,431 ఇళ్ల పట్టాలను ఉచితంగా పంపిణీ చేశారు. 24,195 మంది లబ్ధిదారులు తమ సొంత స్థలాల్లో నిర్మాణం చేపడుతున్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంటికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించింది. 18,738 ఇళ్లు పూర్తవ్వగా.. పురోగతిలో 36,029 ఇళ్లు ఉన్నాయి. పూర్తయిన ఇళ్లకు ఇప్పటివరకూ రూ.445.54 కోట్లు ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వం కల్పించే మౌలిక వసతుల వ్యయం కలిపితే ఇంటి స్థలం, ఇల్లు ఖరీదు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉంటుంది. ఈ కాలనీలు ఊర్లుగా రూపుదిద్దుకుంటున్నాయి.

మెరుగైన జీవితం కోసం..

ఒక పేద కుటుంబం అన్ని సంక్షేమ పథకాలనూ అందుకుంటూ సొంత ఇంట్లో ఉంటే... మెరుగైన జీవితం వారికి తప్పకుండా దక్కుతుంది. ఆయా కుటుంబాల అభ్యున్నతికి బాటలు పడతాయి. దశాబ్దం తిరిగేసరికి... సమాజంలో గణనీయమైన మార్పు కచ్చితంగా కనిపిస్తుంది. అభివృద్ధికి నిర్వచనం... నేటి కంటే రేపు బాగుండటం అని వైఎస్ జగన్ పదేపదే చెబుతుంటారు. దానికి సాక్ష్యంగా ‘వైఎస్సార్ జగనన్న కాలనీలు’ సగర్వంగా తలెత్తుకుని నిలబడుతున్నాయి.

సమగ్ర సౌకర్యాలతో...

ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షల ఆర్థిక సాయంతో పాటు డ్వాక్రా మహిళలకు రూ.35 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు అందిస్తోంది. నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తోంది. సిమెంట్, స్టీల్‌ను రాయితీపై ఇస్తోంది. ఐఎస్‌ఐ మార్కు ఉన్న నాణ్యమైన సిమెంట్, స్టీల్, ఇతర వస్తువులను మార్కెట్ ధరల కంటే తక్కువకే అందిస్తోంది. కేవలం ఇళ్లను నిర్మించి ఇవ్వడమే కాకుండా.. పూర్తిస్థాయి సౌకర్యాల్ని ప్రభుత్వం కల్పిస్తోంది. సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా పైపులైన్లు, భూగర్భ డ్రెయినేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లు అన్ని కాలనీల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్నెట్ సదుపాయం కల్పించడానికీ భూగర్భ కేబుళ్లు వేస్తున్నారు. పేదలకు ‘క్వాలిటీ లైఫ్’ అందించడానికి ప్రభుత్వం చేపట్టిన మహాయజ్ఞంలా నిర్మాణాలు సాగుతున్నాయి.

బాబు హయాంలో బేల చూపులే...

14 సంవత్సరాల పాటు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏనాడు పేదల గురించి ఆలోచించలేదు. అధికారంలో ఉన్నప్పుడు.. సీఎం స్థాయి నుంచి జన్మభూమి కమిటీ వరకూ దోచుకునేందుకు ఎక్కడ దారి దొరుకుతుందో చూడటమే తప్ప.. పేద ప్రజలకు ఒక గూడు ఇద్దామన్న ఆలోచనే వారికి కనిపించలేదు. 2014లో హుద్‌హుద్ ధాటికి వేల మంది ప్రజలు ఇళ్లు కోల్పోయారు. 2016 ఏప్రిల్ నాటికి బాధితులకు ఇళ్లు అప్పగిస్తామని చెప్పారు. 2019 ఎన్నికలు వచ్చేంత వరకూ కూడా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారు. బాధితుల జాబితా అధికారుల వద్ద ఉన్నా.. దానితో సంబంధం లేకుండా టీడీపీ జన్మభూమి కమిటీలే అర్హుల జాబితాని సిద్ధం చేశాయి. ఇళ్ల కేటాయింపులో 80 శాతం వరకూ టీడీపీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యమిచ్చారు. ఇతర పార్టీల వారు బాధితుల జాబితాలో ఉన్నా.. వారిని పక్కకు తప్పించారు. ఇలా ఒక్క ఇంటిని కూడా నిరుపేదకు ఇవ్వని చరిత్ర తెలుగుదేశం పార్టీది.

పాకల్లో బతుకులు.. పక్కా ఇంటికి



మాది చోడారం మండలంలోని సాయిపల్లి (చాకిపల్లి). నా పేరు పోలేపల్లి లచ్చిమి. మాది సేనా పేద కుటుంబం. నేను, మా ఆయన అప్పల నాయుడు కూలి పనులకు, సెరువు పనికి ఎల్తాం. రోజూ పనికెల్లకపోతే పూట గడివని బతుకులు మావి. మాకు ఇద్దరు పిల్లలు. మా కష్టం మీదే ఆల్లని పోసించుకోవాల. సొంతంగా నాణ్ణెమైన ఇల్లు లేదు. దీంతో పూరిపాకలోనే ఉంతన్నాం. కూలాడితే గానీ కుండాడని మాలాంటోళ్లం సొంతిల్లు కట్టుకోగలమా. ఎన్ని పెబుత్వాలు మారినా మా బతుకులు పాకల్లోనే గడిసిపోతాయనుకునేటోళ్లం. జగనన్న సీఎం అయ్యాక మాలాంటోళ్ల బతుకుల్లో వెలుగులొచ్చాయి. మా ఊర్లో సచివాలయం ఆపీసోళ్లు, వలంటీరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి మా పేర్లు రాసుకెల్లారు. ఇల్లు లేనోళ్లకి ఇంటి స్థలాలు ఇచ్చారు. కొన్ని రోజులకి మా ఊరు చివర్లో ఏసిన జగనన్న కోలనీలో మాకూ ఓ స్థలం ఇచ్చారు. ఇల్లు కట్టుకోడానికి లచ్చా ఎనబయ్యేల రూపాయలు, సిమెంటు, తలుపులు, కిటికీలు, దారమందాలు, కరెంటు సామాన్లు అన్నీ ఇచ్చారు. దానికితోడు మావు కష్టపడి దాచుకున్న కొంత డబ్బు జతచేసి మా తాహతు మేరకు ఇల్లు కట్టుకున్నాం. జగనన్న దయవల్ల మాకూ సొంత గూడు ఏర్పడింది. ఇపుడు మీరెక్కడుంతన్నారని మా సుట్టాలడిగితే సాయిపల్లి జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకొని ఉంతన్నామని ధైర్నెంగా సెప్తన్నాం. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

నెరవేరిన సొంతింటి కల



నా పేరు పోలమూరి సత్యవతి. మాది మునగపాకలోని తిమ్మరాజుపేట. నేను గృహిణిని. నా భర్త బాబూరావు స్థానిక హైస్కూల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం మాది. ఇద్దరు సంతానం. అమ్మాయికి పెళ్లి చేశాం. కొడుకు ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. మాకు సొంతిల్లు లేదు. ఇరవయ్యేళ్లుగా అద్దె ఇళ్లలోనే ఉంటున్నాం. చాలా సార్లు అద్దె చెల్లించేందుకు మేం పడ్డ కష్టాలు మర్చిపోలేం. గత ప్రభుత్వ హయాంలో సొంతింటి కోసం పనులు మానుకుని తిరగడం తప్ప ఫలితం లేకపోయింది. ఎన్నికల ప్రచారంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు వలంటీరే మా ఇంటికొచ్చి, అవసరమైన పత్రాలు తీసుకుని సచివాలయంలో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేశారు. వెంటనే నాకు ఇంటి పట్టా మంజూరు చేశారు. అధికారులు స్వయంగా వచ్చి హద్దులతో సహా స్థలం చూపించి, మాకు అప్పగించారు. ఆ స్థలంలోనే ఇల్లు కట్టుకున్నా. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.లక్షా 80 వేలు సాయం అందించింది. దీనికి తోడు ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాల రూపంలో కలిగిన లబ్ధి, ఇతరుల నుంచి కొంత అప్పు తీసుకుని సొంతింటి కల నెరవేర్చుకున్నాం. సీఎం జగన్ పుణ్యమా అని ఏళ్లనాటి కల నెరవేరింది. మాకంటూ శాశ్వత చిరునామా వచ్చిందంటే జగనన్న చలవే. మాలాంటి పేదోళ్లకు మేలు జరగాలంటే మళ్లీ మళ్లీ జగనే సీఎం కావాలి.

సొంతిల్లు.. చీకూచింతా లేని జీవితం



నా పేరు వారాది కృష్ణవేణి, నేను ఒంటరి మహిళను. అనకాపల్లి మండలంలోని రేబాక గ్రామంలో నా తల్లితో కలిసి ఉండేదాన్ని. నా తల్లి మరణించాక చాలా కాలం నుంచి ఒంటరి బతుకే నాది. గత ప్రభుత్వంలో బతుకు చాలా భారంగా ఉండేది. జగనన్న ప్రభుత్వంలో నా కష్టాలన్నీ తీరాయి. మా ఊరికి చేరువగానే జగనన్న లేఅవుట్ వేశారు. నాకు సొంతిల్లు లేదని తెలుసుకున్న మా వలంటీర్ నా ఆధార్, ఇతర వివరాలతో మా ఊరి సచివాలయంలో దరఖాస్తు పెట్టారు. రోడ్డుకు ఆనుకుని లేఅవుట్‌లో ముందు వరుసలోనే నా పేరున స్థలం మంజూరైంది. వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాను. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వచ్చి పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలు తీసుకునేవారు. నిర్మాణ దశల మేరకు నాలుగు విడతల్లో బిల్లును నా బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఇసుక, సిమెంట్, ఇనుముతో కలిపి మొత్తం రూ.లక్షా, 80 వేలు లబ్ధి చేకూరింది. దీంతో చాలా వేగంగా నా ఇంటి పనులు పూర్తి చేసుకున్నా. ఇప్పుడు జగనన్న ఇచ్చిన స్థలంలో నిర్మించుకున్న ఇంటిలోనే ధైర్యంగా బతుకుతున్నా. పేదల కోసం ఆలోచించే మనసున్న నాయకుడు జగనన్న. ఈ ప్రభుత్వం నన్ను ఓ ఇంటికి యజమానికి చేసింది. ప్రతి నెలా ఒకటో తేదీనే ఒంటరి మహిళ పింఛన్ ఇంటికే వచ్చి వలంటీర్ అందిస్తున్నారు. జగనన్న దయతో ఎలాంటి చీకూచింత లేకుండా సంతోషంగా బతుకుతున్నా.

అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకుల నియామకం


చిక్కాల రామారావు


కాశీ విశ్వనాథం


చిన అప్పలనాయుడు

సాక్షి, అనకాపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. నర్సీపట్నం నియోజకవర్గం పరిశీలకుడిగా చిక్కాల రామారావు, చోడవరం నియోజకవర్గం పరిశీలకుడిగా బొడ్డేడ కాశీ విశ్వనాథం, అనకాపల్లి నియోజవర్గం పరిశీలకుడిగా శరగడం చిన అప్పలనాయుడిని నియమించారు. ఈ మేరకు బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

పులకించిన భక్తకోటి

- ఉపమాక, వడ్డాదిలో నేత్రపర్వంగా వెంకన్న కల్యాణోత్సవం

8లో





ఉపమాకలో సర్వాభరణాలతో దర్శనమిస్తున్న స్వామివారు, గరుడాద్రి చేరుకుంటున్న భక్తులు





వడ్డాదిలో వెంకన్న కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణ శ్రీనివాసుని దర్శించి భక్తజనం పులకించింది. శ్రీదేవీ, భూదేవి అమ్మవార్లతో స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి పరవశించింది. వేంకటేశుని కల్యాణోత్సవాలు ఉపమాక, వడ్డాదిలో ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా పాల్గుణ మాసం శుద్ధ ఏకాదశి నాటి రాత్రి స్వామివారి తిరుకల్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈసారి కూడా లక్షలాదిమంది తరలివచ్చి వెంకన్నను తనివితీరా దర్శించుకున్నారు.

ఎన్నికల ప్రక్రియలో వీరే కీలకం

- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారి
- పార్లమెంట్ నియోజకవర్గానికి ఆర్వోగా కలెక్టర్
- ఎన్నికల నిర్వహణలో బీఎల్వో, ప్రిసైడింగ్ అధికారులూ ముఖ్యమే..
- జిల్లాలో ఆరుగురు ఆర్వోలు, వీరి పర్యవేక్షణలో 22 మంది ఏఆర్వోలు

సాక్షి, అనకాపల్లి: ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ పూర్తయి ఫలితాలు వెలువడే వరకూ రిటర్నింగ్ అధికారులే కీలక పాత్ర పోషిస్తారు. వీరితోపాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా.. అభ్యర్థులు కోడ్ అతిక్రమించకుండా పర్యవేక్షించేందుకు ఎన్నికల కమిషన్ వీరికి ప్రత్యేక అధికారాలను అందించింది. ఓటర్లు ప్రశాంతంగా ఓటుహక్కును వినియోగించునే వాతావరణం కల్పించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అభ్యర్థుల నామినేషన్ పత్రాల దాఖలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బూత్ లెవెల్ అధికారుల నుంచి జిల్లా ఎన్నికల అధికారుల వరకు ప్రత్యేక బాధ్యతలు నిర్వర్తిస్తారు. అనకాపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారిగా జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో రిటర్నింగ్ అధికారిని నియమించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్‌గా జాయింట్ కలెక్టర్ జాహ్నవి వ్యవహరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల హడావుడి ప్రారంభమైన తరుణంలో ఎన్నికల నిర్వహణలో అధికారుల నిర్వర్తించే బాధ్యతలను ఒక్కసారి తెలుసుకుందాం.

జిల్లా ఎన్నికల అధికారి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జిల్లా ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ..ఎన్నికలు ప్రశాంతంగా జరిపించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అనకాపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగానూ వ్యవహరిస్తారు.



రిటర్నింగ్ అధికారి (ఆర్వో)

ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారిని ఎన్నికల సంఘం నియమిస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాలు ప్రకటించే వరకూ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అభ్యర్థుల ఖర్చు, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, ఉపసంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, బ్యాలెట్ పేపర్ల తయారీ, కౌంటింగ్ వంటి కీలకమైన బాధ్యతలు రిటర్నింగ్ అధికారుల సమక్షంలోనే జరుగుతోంది. సహాయ రిటర్నింగ్ అధికారి సహకారంతో నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియకు వీరే పూర్తి బాధ్యత వహిస్తారు.

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు)

నియోజకవర్గ స్థాయిలో ఆర్వోలకు సహాయకాధికారిగా స్థానిక తహసీల్దార్లు ఏఆర్వోలుగా వ్యవహరిస్తారు. ఆర్వో చేపట్టే బాధ్యతలను వీరు సమన్వయంతో నిర్వహిస్తారు. ఆర్వోకి అన్ని విధాలా సహాయం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తారు. జిల్లా వ్యాప్తంగా 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆరుగురు ఆర్వోలను నియమించారు. ఈ ఆరుగురు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణలో 22 మంది ఏఆర్వోలు పనిచేస్తారు.

సెక్టోరియల్ అధికారి..

ఎనిమిది నుంచి పది పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేందుకు ఒక్కో సెక్టోరియల్ అధికారిని నియమిస్తారు. మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే గెజిటెడ్ అధికారులు ఈ బాధ్యతలు చూసుకుంటారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చోట 144 సెక్షన్‌ విధించే అధికారం ఉంటుంది. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన బందోబస్తును సిఫారసు చేయడం వంటి విధులు నిర్వహిస్తారు. జిల్లాలో 157 మంది సెక్టోరియల్ అధికారులను నియమించారు. ఇందులో 145 మంది విధుల్లో ఉండగా..12 మంది రిజర్వ్‌లో ఉంటారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

నియోజకవర్గానికి రెండు లేదా 4 చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటాయి. ఆ బృందాలు ఆయా మండలాల్లో మద్యం, డబ్బు, ఓటర్లను ప్రలోభ పరిచేందుకు తరలించే సామగ్రి అక్రమ రవాణా జరగకుండా విస్తృతంగా తనిఖీలు చేపడతారు. జిల్లాలో 24 ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించారు.

మైక్రో అబ్జర్వర్లు..

ఎన్నికల తీరును నివేదికగా రూపొందించి జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారులకు పంపడంలో మైక్రో అబ్జర్వర్లు కీలకంగా వ్యవహరిస్తారు.జిల్లాలో 764 మందిని నియమించారు.

బూత్ స్థాయి అధికారి (బీఎల్వో)

ఎన్నికల ప్రక్రియలో చిట్టచివరి సిబ్బందే బూత్ స్థాయి అధికారి. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు వీరే పర్యవేక్షిస్తారు. అర్హులైన పౌరుల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా విధులు నిర్వర్తిస్తారు. ఓటరు నమోదు, జాబితా తయారీలోపై అధికారులకు తోడ్పాటు అందిస్తారు. జిల్లాలో వీరు 1,529 మంది ఉన్నారు.

ప్రిసైడింగ్ అధికారి..

ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. ఈయన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తారు. పోలింగ్ అనంతరం సీల్ వేసి స్ట్రాంగ్‌రూంకు తరలిస్తారు. ఇతనికి మరో అధికారి ఏపీవో ఉంటారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే అన్ని కార్యకలాపాలు ఈయన పర్యవేక్షణలోనే జరుగుతాయి. జిల్లాలో 1529 ప్రిసైడింగ్ అధికారులను ఏర్పాటు చేశారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



జిల్లాలో ఎన్నికల కసరత్తు చాలా ముఖ్యమైంది. ఎన్నికలకు నియమించిన ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలి. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి. ఎన్నికల సంఘం సూచించిన విధులను తూచా తప్పకుండా పాటించాలి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ఓటరుకు డబ్బులు, మద్యం పంచడం వంటివి ప్రలోభాలకు పాల్పడినా వారిపై తగు చర్యలు తప్పవు. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, కంప్లయింట్ మానిటరింగ్ సిస్టమ్ ఎన్నికల కోడ్ ప్రారంభమైనప్పటి నుంచి విధుల్లో ఉన్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, స్ట్రాంగ్ రూంలతో పాటుగా సీల్‌ను, సీసీటీవీ ఫుటేజీలను కూడా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల్లో, డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూంల వద్ద మౌలిక వసతులను కల్పించాం.

– రవి పట్టన్‌శెట్టి,
జిల్లా ఎన్నికల అధికారి

క్లుప్తంగా

జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం



రావికమతం మండలం కోటవీధి రామాలయంలోకి చేరిన వర్షపునీరు

నర్సీపట్నం: అల్పపీడన ప్రభావంతో ఆకాశం మేఘావృతమై బుధవారం జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం కురిసింది. గంట పాటు కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడింది. నర్సీపట్నంలో మెయిన్‌రోడ్డు జలమయమైంది. డ్రైనేజీల్లో నుంచి వర్షపునీరు పొంగి పొర్లడంతో రోడ్లపైకి చెత్తాచెదారం కొట్టుకొచ్చింది. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రావికమతంలో ఈదురుగాలులతో వర్షం కురిసింది. మాడుగులలో అపరాల పంటకు నష్టం వాటిల్లింది. మినప చేను తడిచి ముద్దయింది. చోడవరం, బుచ్చెయ్యపేట, నాతవరం, మాకవరపాలెం, చీడికాడ తదితర మండలాల్లో ఈ వర్షం జీడి, చెరకు కార్శి తోటలకు మేలు చేసిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తాండవలో రొయ్యల వేట ప్రారంభం



తాండవ జలాశయంలో రొయ్యల వేట సాగిస్తున్న జాలర్లు

గొలుగొండ : తాండవ జలాశయంలో రొయ్యల వేట ప్రారంభం అయ్యింది. బుధవారం ముహూర్తం ప్రకారం అన్ని ప్రాంతాల్లో రొయ్యల వేటను ప్రారంభం చేశారు. ప్రతి ఏటా మార్చి నుంచి జూన్ 10 వరకు మాత్రమే తాండవ జలాశయంలో రొయ్యల వేట సాగిస్తుంటారు. జాలర్లు సంఘం తీర్మాణం ప్రకారం బుధవారం వేట ప్రారంభం కావడంతో గొలుగొండ, నాతవరం మండలాల్లో ఉన్న 430 మంది జాలర్లు వేట ప్రారంభం చేశారు. ఇక్కడ పడిన రొయ్యలను జాలర్లు వ్యాపారులకు అమ్మకాలు చేయగా వారంతా గొలుగొండ రొయ్యల కేంద్రం వద్దకు తీసుకురావడం జరుగుతుంది. ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. వేట ప్రారంభం కావడంతో జాలర్లకు ఆదాయం లభిస్తుంది.

భక్తకోటితో పులకించిన ఉపమాక

- జనసంద్రమైన గరుడాద్రి
- వెంకన్న కల్యాణోత్సవానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం
- పట్టువస్త్రాలు సమర్పించిన హెటిరో ప్రతినిధులు



ఉపమాకలో బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న డీఐజీ విశాల్‌గున్ని



స్వామిని దర్శించుకునేందుకు క్యూలైన్లో బారులు తీరిన భక్త జనం



వడ్డాదిలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



వడ్డాది ఆలయంలో బారులు తీరిన భక్తులు

నక్కపల్లి : భక్తకోటితో ఉపమాక పులకించింది. కోనేటి రాయుడు కల్యాణాన్ని కనులారా తిలకించేందుకు వచ్చిన భక్తజనంతో ఉపమాక కిటకిటలాడింది. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు రాత్రి స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణాన్ని పురస్కరించుకుని బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు కొండపై కల్కి అవతారంలో వెలసిన మూలవిరాట్‌కు తొలి అభిషేకం నిర్వహించారు. నిత్యార్చనలు పూర్తి చేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. గరుడాద్రి పర్వతంపై స్వామివారు ఏకశిలపై అశ్వారూడుడై షడ్భుజాలతో వెలిసారు. కల్యాణం రోజున స్వామి నిజ స్వరూపాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజామున రెండుగంటల నుంచే భక్తజనం మెట్లమార్గం గుండా మూలవిరాట్ సన్నిధికి చేరారు. ఆలయ ముఖద్వారానికి ఎదురుగా ఉన్న ఆస్థాన మండపం ,బేడామండపం, స్వామి ఉత్సవమూర్తులున్న మండపం, మెట్లమార్గం ఉపమాక పురవీధులు వేలాది మంది వెంకన్న భక్తులతో కిటకిటలాడాయి.

పుష్కరిణిలో పుణ్యస్నానాలు...

బ్రహ్మ తపస్సు చేసిన బందుర సరస్సు (పుష్కరిణిలో) పుణ్యస్నానమాచరించి స్వామి దర్శనానికి వచ్చారు. విశాఖ జిల్లా నుంచే కాకుండా ఉభయగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, ఒరిస్సా రాష్ట్రాలనుంచి కూడా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు.

వెంకన్న సన్నిధిలో డీఐజీ

ఉపమాక వేంకటేశ్వరస్వామిని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని , జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు దర్శించుకున్నారు. డీఐజీకి ఆలయ అర్చకులు పరివట్టం కట్టి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బేడామండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు.

కమనీయం.. వడ్డాది వెంకన్న కల్యాణం

బుచ్చెయ్యపేట: ప్రసిద్ధి చెందిన వడ్డాది వేంకటేశ్వర స్వామి 151వ కల్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల కల్యాణ వేడుకల్లో భాగంగా తొలిరోజు బుధవారం స్వామివారికి ఏకాదశి ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే వడ్డాది వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం పలు గ్రామాల భక్తులు పోటెత్తారు. గోవింద నామ స్మరణతో వడ్డాది గిరిజాంబ కొండ మార్మోగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు దొండా కన్నబాబు, శ్రీరామ్ కుటుంబ సభ్యులకు దేవస్థానం ఈవో శర్మ తొలి దర్శనం కల్పించి ప్రసాదాలు అందించారు. తెల్లవారు జాము నాలుగు గంటల నుంచి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు వేంకటేశ్వరస్వామి తొలి దర్శనం కోసం ఆలయం వద్ద బారులు తీరారు. కొంతమంది భక్తులు ఆలయ సమీపంలో తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం నుంచి జోరున వర్షం కురుస్తున్నా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. రాత్రికి గిరిజాంబ కొండపై ఆలయ మండపంలో స్వామి వారి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవంలో స్వామి వారి పల్లకి మోయడానికి భక్తులు పోటీపడ్డారు. పలు గ్రామాల నాయకులు, అధికారులు స్వామివారిని దర్శించుకోగా దేవస్థానం ఈవో శర్మ దగ్గరుండి పూజా కార్యక్రమాలు చేయించి ప్రసాదాలు అందించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



గుడ్డిప, పోలేపల్లి గ్రామాల నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

చోడవరం : వైఎస్సార్‌సీపీలోకి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రావికమతం, బుచ్చెయ్యపేట మండలాలకు చెందిన గుడ్డిప, పోలేపల్లి గ్రామాల నుంచి సుమారు 30మంది టీడీపీ కార్యకర్తలు తమ కుటుంబాలతో సహా బుధవారం వైఎస్సార్‌సీపీలో చేశారు. వీరికి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా వారికి స్వాగతం పలికారు. గుడ్డిప, పోలేపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు గల్లా లీలా ప్రసాద్, సోములు, సంజీవు, పెద్దాడ కల్యాణం, అధికార రాజు, విస్సారపు అర్జున. కె. సత్యారావు, ఉప్పులూరి రాము, సోలాపు విసన్నరాజు, సీతా పోతురాజు, కంచిపాటి నాయుడు, పెద్దాడ రాజునాయుడు, ఉప్పులూరి హరిబాబు, పెద్దాడ దేముళ్లు వైఎస్సార్‌సీపీలో చేశారు. తెలుగుదేశం పార్టీ కాపులకు సముచిత స్థానం కల్పించలేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అనేక పథకాలు ఇవ్వడమే కాకుండా గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ నియోకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన కృషికి తామంతా మద్దతు తెలుపుతూ వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు. వారందరినీ ఎమ్మెల్యే ధర్మశ్రీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేసే నాయకులందరికీ ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ధర్మశ్రీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి అంతా సమష్టిగా పనిచేయాలని కోరారు.

ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో...

నర్సీపట్నం : నాతవరం మండలం, ఎం.బి.పట్నం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బుధవారం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మాజీ వార్డు మెంబరు ఆరుగొల్లు నూకరాజు, కన్నూరి దేముడు, పెద్దాడ జయబాబు, కోరిబిల్లి అప్పారావు, ఆరుగొల్లు సముద్రాలు, మాజీ వార్డు మెంబరు పెద్దాడ నూకరాజు, పిల్లి అప్పారావు, కోరిబెల్లి నాగన్న, ఆరుగొల్లు లోవరాజు, కాపారపు నాగేశ్వర రావు, దుర్గా ప్రసాద్, అప్పారావు, బోడపాటి గణేష్, కోరిబెల్లి రమణ, చిన నూకరాజు, చిన రాజయ్య, రాజు, అప్పారావు, జాన్, ప్రసాద్, తాతాజీ, చంటి, లక్ష్మి, సింహాచలం, రాము, పెంకే లక్ష్మి మరో 20 కుటుంబాలు వారు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారంతా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పైల సునీల్, నాయుడు, శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల్లో అనుమతులకు సింగిల్ విండో

- రూ.50 వేలకు మించి నగదుతో ప్రయాణం చేయొద్దు
- డీఆర్వో దయానిధి

తుమ్మపాల: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులకు వివిధ అనుమతులు పొందేందుకు కలెక్టరేట్‌లో సింగిల్ విండో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో బి.దయానిధి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలు, అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించిన అనుమతులు పార్లమెంటు, అసెంబ్లీల రిటర్నింగ్ అధికారులు జారీ చేస్తారన్నారు. సభలు సమావేశాలు, పార్టీ కార్యాలయం ప్రారంభం, ప్రచార వాహనాలు, ఊరేగింపులు, బారికేడ్ల నిర్మాణాలకు నియోజకవర్గ ఆర్వో నుంచి అనుమతులు పొందాలన్నారు. ఇంటింటి ప్రచారం, ర్యాలీలకు 48 గంటల ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలో ఎవరైనా రూ.50 వేలకు మించి నగదుతో పట్టుబడినట్లయితే సీజ్ చేస్తామన్నారు. ఏ అవసరం నిమిత్తం సొమ్ము తీసుకెళ్తున్నారో ముందుగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమిటీ వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. స్క్వాడ్ తనిఖీ సమయంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (8688365757)కు ఫోన్ చేయించవచ్చని వివరించారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బస్సు

- వొమ్మవరం గ్రామానికి చెందిన డ్రైవర్ దుర్మరణం



మృతి చెందిన షేక్ మీరా సాహెబ్

యలమంచిలి రూరల్ : మితిమీరిన వేగంతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ షేక్ మీరా సాహెబ్(27) దుర్మరణం పొందాడు. మంగళవారం రాత్రి పులపర్తి కూడలికి సమీపంలో 16వ నంబరు జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి ఎస్‌ఐ పైల సింహాచలం అందించిన వివరాలివి. ఎస్.రాయవరం మండలం వొమ్మవరంకి చెందిన షేక్ నన్నా సాహెబ్ కుమారుడు మీరా సాహెబ్ చుట్టుపక్కల గ్రామాల్లో వ్యవసాయ పనులకు ట్రాక్టర్ తోలుతూ ఉపాధి పొందుతున్నాడు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో వొమ్మవరం నుంచి పులపర్తికి ట్రాక్టర్‌ను తీసుకొస్తున్నాడు. ధర్మవరం సినిమాహాలు దాటిన తర్వాత పిఠాపురం నుంచి విజయనగరం వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ట్రాక్టరును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టరు నడుపుతున్న మీరా సాహెబ్ రోడ్డుపై పడిపోయాడు. ట్రాక్టరు వెనుక చక్రం అతని ఛాతీపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన మీరా సాహెబ్‌ను యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

పెళ్లయిన ఆరు నెలలకే..

ఇటీవల ఆరు నెలల క్రితమే మీరా సాహెబ్‌కు వివాహమైంది. భార్య మూడు నెలల గర్భిణి. ఆనందంగా సాగిపోతున్న వారి జీవితంలో ఊహించని విధంగా రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. ట్రాక్టరును పులపర్తిలో ఉన్న డ్రైవర్‌కు అప్పగించి తిరిగొస్తానని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లిన మీరా సాహెబ్‌ను కొద్దిసేపటికే మృత్యువు కబళించడంతో విగతజీవిగా ఉన్న అతడ్ని చూసిన భార్య, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు మార్చురీ వద్దకు వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ సింహాచలం తెలిపారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



తండ్రికి దహన సంస్కారాలు చేస్తున్న కుమార్తె ప్రవల్లిక

అనకాపల్లి/తుమ్మపాల : రోడ్డు ప్రమాదంలో తండ్రి మరణంతో మనస్తాపానికి గురై కొడుకు తాసుబిల్లి సూరిఅప్పారావు మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. సూరిఅప్పారావు మృతదేహానికి తలకొరివి పెట్టి కుమార్తె ప్రవల్లిక కన్న రుణం తీర్చుకుంది. వివరాలివి. మండలంలో బట్లపూడి గ్రామానికి చెందిన తాసుబిల్లి నూకరాజు 20 రోజుల క్రితం శంకరం వద్ద జాతీయ రహదారి దాటుతూ ఇంటికి వస్తుండగా కారు ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో మనస్తాపానికి గురైన కొడుకు సూరిఅప్పారావు ఆందోళనతో మంచాన పడ్డాడు. సూరిఅప్పారావుకు భార్య భారతి, ఇద్దరు ఆడ పిల్లలు ప్రవల్లిక, భవ్య ఉన్నారు. ప్రవల్లిక ఇంటర్ రెండవ సంవత్సరం, భవ్య 9వ తరగతి చదువుతుంది. సూరిఅప్పారావు గ్రామంలో చిన్నచిన్న కూలిపనులు చేసుకుంటుండగా కుటుంబ బాధ్యతలు అన్నీ తండ్రి నూకరాజే చూసుకునేవారు. అన్నీ చూసుకునే తండ్రే లేనప్పుడు నేనేందుకు అనుకున్నాడో ఏమో కట్టుకున్న భార్య, పేగుబంధం పిల్లలను సైతం వదులుకుని మనోవేదనతో తనువు చాలించి తండ్రి చెంతకే సూరిఅప్పారావు వెళ్లిపోయాడు. అతనికి మగ బిడ్డలు లేకపోవడంతో తన తండ్రికి తానే తలకొరివి పెడతానంటూ ముందుకొచ్చింది పెద్ద కుమార్తె ప్రవల్లిక. తండ్రి దేహానికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేసింది. స్వల్ప కాలంలోనే తండ్రీకొడుకుల మరణంతో మగదిక్కు లేని కుటుంబంలో భార్యాపిల్లలు దిక్కులేని వారయ్యారు.

పోలీస్‌స్టేషన్‌లో అయ్యన్న తనయుడు విజయ్ హల్‌చల్

- కుటుంబ వివాదాన్ని రాజకీయం చేసిన టీడీపీ నేతలు
- రెండు వర్గాలపై కేసు నమోదు చేసిన పోలీసులు



గొలుగొండ స్టేషన్‌లో ఎస్‌ఐతో మాట్లాడుతున్న విజయ్

గొలుగొండ : ఇద్దరు అన్నదమ్ముల నడుమ రెండు నెలల నుండి ఆస్తి తగాదాలు. వీటిని పరిష్కారం చేయాల్సిన నేతలు రాజకీయ రంగు పులిమారు. సమస్య ఒక్కటి.. టీడీపీ నేత అయ్యన్న కుమారుడు విజయ్ దానిని గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రాత్రి రాజకీయ రంగు పులమడం జరిగింది. దీనిపై రెండు వర్గాల మధ్య వచ్చిన ఫిర్యాదులపై ఆరుగురు వ్యక్తులపై ఎస్‌ఐ కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. చీడిగుమ్మల గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన తుమ్మంద్ర అప్పారావు, చినరాజు అన్నదమ్ములు. వీరి మధ్య రెండు నెలలుగా ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. అన్నదమ్ముల మధ్య తగాదాలను గ్రామ పెద్దలు పలుమార్లు పరిష్కారం చేశారు. అయిన అప్పారావు, చినరాజు మధ్య గొడవ చల్లారలేదు. మంగళవారం మధ్యాహ్నం అప్పారావు, చినరాజు మధ్య వివాదం చెలరేగింది. అప్పారావు భార్య నాగలక్ష్మి ఏఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తుంది. చినరాజు భార్య శాంతి కుమారి గ్రామ వలంటీర్‌గా పనిచేస్తుంది. అప్పారావు బంధువులు చినరాజును గ్రామస్తులు చూస్తుండగానే గ్రామంలో కొట్టడం జరిగింది. దీనిపై చినరాజు ముందుగా ఫిర్యాదు చేస్తారని గుర్తించిన అప్పారావు, తన భార్య నాగలక్ష్మి గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చినరాజు భార్య వలంటీర్ కావడంతో మా ఇంటిపై వైఎస్సార్‌సీపీ జెండా కట్టాలని వలంటీర్ డిమాండ్ చేసి గొడవకు దిగిందని గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అయ్యన్న కుమారుడు విజయ్, మండల టీడీపీ నేతలు గొలుగొండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి హల్‌చల్ చేశారు. వలంటీర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన జరుగుతున్న సమయంలో చీడిగుమ్మల ఎస్సీకాలనీకి చెందిన వారంతా గొలుగొండ స్టేషన్‌కు చేరుకున్నారు. అప్పారావు కుటుంబ సభ్యులే చినరాజును కొట్టడం జరిగిందని తెలిపారు. ఇరు వర్గాల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు రెండు వర్గాలకు చెందిన ఆరుగురిపై ఎస్‌ఐ కృష్ణారావు కేసు నమోదు చేశారు. కుటుంబ తగాదాలకు రాజకీయ రంగు రాసిన విజయ్‌పై అక్కడకు వచ్చిన వారంతా ఇదేం రాజకీయం అంటూ విమర్శించారు. అన్నదమ్ముల మధ్య గొడవలను రాజకీయం చేసి ఇంత వరకు తీసుకురావడంపై ఎస్సీ సామాజిక వర్గం మండిపడుతోంది.

పాయకరావుపేటలో లక్కీ షాపింగ్‌మాల్ ప్రారంభం



లక్కీ షాపింగ్ మాల్‌లో చీరలను ప్రదర్శిస్తున్న సినీ స్టార్ అనసూయ భరద్వాజ్

- సినీ తార అనసూయ భరద్వాజ్ సందడి

పాయకరావుపేట: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బి.వి.సత్యవతి, సినీ స్టార్ అనసూయ భరద్వాజ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన అనసూయ భరద్వాజ్ ముందుగా షాపింగ్ మాల్ బయట ఏర్పాటు చేసిన స్టేజిపై నుంచి ప్రేక్షకులకు అభివాదం చేశారు. షాపింగ్ మాల్ ప్రధాన ద్వారం వద్ద రిబ్బన్ కట్ చేశారు. క్యాష్ కౌంటర్ వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ సత్యవతి లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభ సూచనగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ పాయకరావుపేటలో ఇంత పెద్ద షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఆమె షాపింగ్ మాల్ అంతా తిరిగి చీరలను పరిశీలించారు. షాపింగ్ మాల్ అధినేతలు సీరం రత్తయ్య, గ్రంధి శ్రీనివాస రావు, గ్రంధి సుబ్రమణ్యం (స్వామి)మాట్లాడుతూ తమ షోరూమ్ విస్తారమైన రేంజ్‌లో నాణ్యత గల వస్త్రాలను కాంపిటేటివ్ ధరల్లో అందిస్తుందని, ఇక్కడ అపరిమితమైన కలెక్షన్స్, అద్భుతమైన మోడల్స్ అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఎన్నో రకాల ఆఫర్స్ ఇస్తున్నామన్నారు. తుని, పాయకరావుపేట పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాధాన్యతా రంగాలను బ్యాంకులు ప్రోత్సహించాలి

- డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ సమావేశంలో కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ మూడవ త్రైమాసిక సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

తుమ్మపాల: జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే బ్యాంకులు వ్యవసాయం, చిన్నపరిశ్రమలు, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ మూడవ త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం ప్రధాన రంగంగా ఉందన్నారు. దీంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు స్వల్పకాలిక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని సూచించారు. పండ్ల తోటలు, కూరగాయలు, పశు సంవర్థక, డెయిరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించేలా ఆర్థిక చేయూతనివ్వాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.5088.12 కోట్లు, ఎంఎస్‌ఎంఈలకు రూ.1566.9 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సులు రూ.6802.32 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.6,800.62 కోట్లతో కలిపి మొత్తం రూ.13,602.94 కోట్లు అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆర్‌బీఐ ఏజీఎం ఆర్‌కే హనుమకుమారి వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న రుణాలను సమీక్షించారు. యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి పి.నరేష్, నాబార్డ్ డీడీఎం సమంత్‌కుమార్, మెప్మా పీడీ ఎస్.సరోజిని, డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో వైద్యం చేస్తే కఠిన చర్యలు

- దేవరాపల్లిలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాభారతి ఆకస్మిక తనిఖీలు



దేవరాపల్లిలో మెడికల్ షాపులో తనిఖీలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాభారతి

దేవరాపల్లి: మెడికల్ షాపుల్లో రోగులకు వైద్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అనకాపల్లి డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె. ఇంద్రా భారతి హెచ్చరించారు. బుధవారం దేవరాపల్లిలో నాలుగు మెడికల్ షాపులను ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని వెంకటేశ్వర మెడికల్ షాపును తాత్కాలికంగా సీజ్ చేశారు. కొన్ని మందుల షాపుల్లో ఇష్టారాజ్యంగా రోగులకు వైద్యం, నిషేధిత మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వినియోగదారుల ఫోరం నుంచి అందిన ఫిర్యాదు మేరకు తనిఖీ చేపట్టామన్నారు. వైద్యుల సిఫార్సు లేకుండా మందులు విక్రయించినా, నిషేధిత మందులు అమ్మినా సదరు షాపు లైసెన్స్ తాత్కాలికంగా నిలుపుదల చేస్తామన్నారు. కాలం చెల్లిన మందులు, శాంపిల్, ప్రభుత్వ సరఫరా చేసే మందులను విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భారీ గిరి నాగు హతం



దేవరాపల్లి: దేవరాపల్లి శివారు ఒడ్డు చింతల కల్లాల్లో గిరినాగు హల్‌చల్ చేసింది. రైతులు కల్లాల నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా దారికి అడ్డంగా ఉన్న పాము రైతుల కంట పడింది. వారు అతి కష్టం మీద గునపంతో కొట్టి చంపారు. హతమైన గిరినాగు సుమారు 13 అడుగుల పొడవు ఉంది.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

అనకాపల్లి : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద తామర్ల కొండబాబు అనే వ్యక్తి అదృశ్యమైనట్టు పట్టణ పోలీసులకు సోమవారం ఫిర్యాదు అందినట్టు పట్టణ ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ, బల్లిపురం గ్రామానికి చెందిన కొండబాబు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా అదృశ్యమైనట్టు తెలిపారు. కొండబాబు తండ్రి బుచ్చిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

గాయపడిన మహిళ మృతి

అనకాపల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ కేజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతి చెందినట్టు బుధవారం ఫిర్యాదు అందిందని ట్రాఫిక్ ఎస్‌ఐ నర్సింగరావు తెలిపారు. మాకవరపాలెం మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన కడారి గంగమ్మ (54) సోమవారం కుటుంబ సభ్యునితో ద్విచక్రవాహనంపై గాజువాక మండలం ఏడుమెట్ల మర్రిపాలెం క్యాన్సర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లింది. తిరిగి వసుండగా జలగల మదుం సమీపంలో బైక్‌పై నుంచి జారి పడిపోవడంతో తలకు తీవ్రగాయమైందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

క్లుప్తంగా

వేడుకగా వెంకన్న కల్యాణం



ధ్వజారోహణం చేస్తున్న ఆలయ అర్చకులు పులఖండం గిరిబాబు, రాజేష్‌లు

అనకాపల్లి: దేవదాయ ధర్మదాయశాఖ పరిధిలోని స్థానిక దేమునిగుమ్మం వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీఅలిమేలు మంగ కల్యాణం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు పులఖండం గిరిబాబు, రాజేష్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం 6 గంటలకు ఎదురు సన్నాహం రాత్రి స్వామివారి కల్యాణం విశేషంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో టి.రాజసులోచన, ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మీ గోవిందరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షకు 98.87 శాతం హాజరు

తుమ్మపాల : పదవ తరగతి పరీక్షలు-2024 జిల్లాలో 108 కేంద్రాలలో బుధవారం జరిగిన ఇంగ్లిష్ పరీక్షకు 21,215 మంది, 98.87 శాతం విద్యార్థులు హాజరైనట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ 21,229 మంది విద్యార్థుల్లో 106 మంది, ప్రైవేటు 229 మందిలో 137 మంది, మొత్తం 243 విద్యార్థులు హాజరుకాలేదని తెలిపారు. జిల్లా పరిశీలకులు 4 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 5 కేంద్రాలను, 5 స్క్వాడ్ బృందాలు 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడమైందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని ఆమె తెలిపారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

కశింకోట: మండలంలోని అమీన్‌సాహెబ్‌పేట వద్దనున్న చెట్టినాడ్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆస్పత్రి, విశాఖ కంటి ఆస్పత్రుల ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో వైద్యులు పాల్గొని సుమారు 150 మంది రోగులకు ఉచిత కంటి పరీక్షలు, క్యాన్సర్ నిర్ధారణకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చెట్టినాడ్ పరిశ్రమ ఏజీఎం నరసింహరాజు, ధనుంజయ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమందిరంలో ఏకాదశి పూజలు

అనకాపల్లి: స్థానిక గవరపాలెం గౌరీపంచాయతన దేవాలయంలోని కృష్ణ మందిరంలో బుధవారం ఏకాదశి పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ నామ అర్థ ఏకాహం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మహిళా భక్తులు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, గౌరీ గీతామందిరం ప్రతినిధులు వేగి సత్యవతి, ఆడారి లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ వ్యక్తికి రిమాండ్

అనకాపల్లి: స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అనుమానంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన వరదరాజన గణేష్ వద్ద 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్‌ఐ సత్యనారాయణ బుధవారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, గణేష్‌ను కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. నిందితునికి న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు.

పశువుల పాక దగ్ధం

అనకాపల్లి: మండలంలోని కొండ్రం గ్రామంలో బుధవారం తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో సాలాపు నాగమణికి చెందిన పశువుల పాక అగ్నికి ఆహుతైంది. గ్రామంలో నెల రోజుల్లో వరుసగా నాలుగు ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరగడంతో రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పోలీస్‌లు, అధికారులు దృష్టిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. పశువుల పాకలో పశువులు లేకపోవడంతో పెద్దగా ఆస్తి నష్టం జరగలేదని నాగమణి చెప్పింది.

జనుం ఉపయోగాలు ఘనం

- మండలంలోని 120 ఎకరాల్లో జనుం సాగు
- పచ్చిరొట్ట ఎరువు, నార, మిక్చర్‌లో వినియోగం



సాగులో ఉన్న జనుం పంట

కశింకోట: జనుం పంట సహజ సిద్ధ ఎరువుగా భూమిని సారవంతం చేస్తుంది. పూత దశలో వలిసె పూల అందాన్ని సంతరించుకుంటుంది. రబీ సీజన్‌లో మండలంలోని రైతాంగం జనుం సాగుపై మక్కువ చూపుతున్నారు. నామమాత్రపు పెట్టుబడితో, అదనపు ఆదాయం సమకూరనుండటం కూడా వీటి సాగుకు ప్రధాన కారణం. మండల గ్రామాల్లో సుమారు 120 ఎకరాల్లో ఈ ఏడాది జనుం సాగవుతోంది. గత ఏడాది 200 ఎకరాలకు పైగా సాగులో ఉండేది. డిసెంబర్లో కురిసిన భారీ వర్షాలకు నీరు నిలిచి, దున్నేందుకు వీల్లేని ప్రాంతాల్లో సాగు జరగలేదు.

ఎకరాకు రూ.25 వేలు రాబడి

జనుంను ఎక్కువగా కశింకోట, వెదురుపర్తి, బయ్యవరం, గొబ్బూరు, జమాదులపాలెం, తాళ్లపాలెం, ఏఎస్ పేట, సోమవరం, చింతలపాలెం, జెట్టపురెడ్డితుని, నరసింగబిల్లి, నూతలగుంటపాలెం, ఏనుగుతుని, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం గ్రామాల్లో ఆరు తడి పంటగా పండిస్తారు. దీనికి పెద్దగా నీరు అవసరం లేదు. మండల రైతాంగం ఈ పంటను సాధారణంగా రబీ సీజన్‌లోను, ఖరీఫ్‌కు ముందు వేసవిలో సాగు చేస్తారు. ఖరీఫ్‌లో వేసిన వరి పంట, చెరకు తొలగించిన తర్వాత మడిలో పదును ఉండగానే ఎక్కువ మంది దుక్కి అవసరం లేకుండా జనుం విత్తనాలు నేరుగా జల్లుతారు. మరికొందరు భూమి గుల్లబారి ఉండటానికి దుక్కి దున్ని పంట వేస్తారు. సుమారు మూడు నెలల్లో ఏపుగా ఎదిగి, కాయలు కాసి పంట చేతికి వస్తుంది. కాయలు ఎండిన తర్వాత వాటి నుంచి గింజలు సేకరిస్తారు. ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. జనుం గింజలు కిలో రూ.50 నుంచి రూ.60 వరకు మార్కెట్‌లో ధర పలుకుతోంది. ఈ లెక్కన ఎకరాకు రూ.25 వేలకు పైనే రాబడి వస్తుంది. రవాణా, సాగు వ్యయం పోనూ ఎకరాకు కనీసం రూ.20 వేలు ఆదాయం మిగులుతుంది.

పచ్చిరొట్ట ఎరువుల్లో కీలకం

వీటిని విత్తనాలుగాను, తినే మిక్చర్ పదార్థంలోను వినియోగిస్తారు. శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో జనుం నార తీసి సంచులు తయారీ చేస్తారు. కేవలం విత్తనాల సేకరణ కోసమైతే ఎకరాకు 10 కిలోలు, పచ్చిరొట్ట ఎరువుగా అయితే 20 కిలోల వంతున జల్లాలి. కిలో విత్తనాలు రూ.60. విత్తనాలు, దుక్కి, పంట సేకరణ వ్యయం మినహా మరే ఇతర వ్యయాలు దీనికి ఉండవు. ఖరీఫ్ సీజన్‌కు ముందు వేసవిలో జనుం సాగు చేస్తారు. ఇది 45 రోజులకు పూత దశకు చేరుతుంది. దీన్ని మొక్కగా ఉండగానే పూర్తిగా దుక్కిలోగానీ, దమ్ములోగానీ కలియదున్నుతారు. ఇది భూమిలో కుళ్లి సహజ సిద్ధమైన ఎరువుగా ఉపయోగపడుతుంది. ఖరీఫ్‌లో ప్రధానంగా సాగుచేసే వరి పంటకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఒక వైపు ఆదాయం కోసం రబీలోను, మరో వైపు భూ సారానికి ఎరువుగా ఉపయోగపడుతుండటం కోసం ఖరీఫ్ సీజన్‌కు ముందు దీన్ని ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారు.

వలిశలను తలపిస్తోన్న జనుం

మండలంలోని పలు గ్రామాల్లో వేసిన జనుం పంట ప్రస్తుతం పూత దశలో ఉంది. పసుపు రంగు పూలతో అందంగా దర్శనమిస్తోంది. ఇది ఏజెన్సీ ప్రాంతంలో పండించే వలిశ పూలను తలపిస్తోంది. దీంతో దారిన పోయే వారు ఆసక్తితో ఈ పంట పొలాల వద్ద ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

> **వ్యయం చాలా తక్కువ**
>
> మండలంలో జనుం సాగు ఎక్కువగా భూముల సారవంతానికే చేస్తున్నారు. దీంతోపాటు ఇతర ఉపయోగాలు కూడా ఉండటం సాగు రైతులకు కొంత కలిసి వస్తోంది. జనుం సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. విత్తనాలు చల్లితే చాలు. పంట చేతికొచ్చే వరకు దానివేపు చూడాల్సిన పనిలేదు. ఖరీఫ్ పంట అధిక దిగుబడి కోసం పచ్చిరొట్ట ఎరువుగా జనుం పంటనే ఎక్కువగా వేయాలని రైతులకు సిఫార్సు చేస్తాం.
>
> – ఎం.స్వప్న, మండల వ్యవసాయ అధికారి, కశింకోట

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ఎల్.మధుసూదన, ఏఆర్వో, సెల్ నెంబర్ : 85003 22722



కశింకోట: పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి(ఏఆర్వో), తహసీల్దార్ ఎల్.మధుసూదన పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన ‘సాక్షి’తో మాట్లాడుతూ 85 ఏళ్లు దాటిన ఓటర్లు, పోలింగ్ కేంద్రాలకు చేరలేని వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఇందుకు సంబంధిత బూత్ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న వారు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, లేకున్నా ఓటు వేసినట్లుగానే పరిగణిస్తామన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు నామినేషన్లు స్వీకరణ వరకు గడువు ఉంటుందన్నారు. సంబంధిత పోలింగ్ బూత్ అధికారులను కలిసి అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించి సజావుగా ఎన్నికలు జరగడానికి సహకరించాలన్నారు. నిబంధనలు అనుసరించి రాజకీయ పార్టీల అనధికార ఫ్లెక్సీలు, బోర్డులు, బ్యానర్ల తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. రాజకీయ నేతల విగ్రహాలపై ముసుగులు వేసినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎక్కడైనా ఉంటే వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 2,11,748 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,02,108 మంది పురుషులు, 1,09,635 మంది మహిళా ఓటర్లు, ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలకు 251 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు.

నిర్వర్తించాల్సిన విధులు

ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ జాహ్నవి వ్యవహరిస్తుండగా, ఏఆర్వోలుగా అనకాపల్లి, కశింకోట తహసీల్దార్లు వ్యవహరిస్తున్నారు. వీరు రిటర్నింగ్ అధికారికి సహాయకారిగా ఉంటారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా పర్యవేక్షించడం, ఓటు హక్కు వినియోగంపై ఓటర్లను చైతనపరచడం, పోలింగ్ బూత్‌లలో సౌకర్యాల ఏర్పాటు, వాహనాలను పరిశీలించి అనుమతులు ఇవ్వడం, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు చేయడం తదితర విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది.

వర్షంతో హర్షం



నెహ్రూచౌక్‌లో వర్షం కురుస్తున్న దృశ్యం

అనకాపల్లి/తుమ్మపాల: పట్టణం, మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం వర్షం కురిసింది. ఉదయం 11 గంటల వరకూ కొద్దిపాటి ఎండ ఉన్నప్పటికి ఒక్కసారిగా ఆకాశం మబ్బులు కమ్మి వాతావరణం చల్లబడి, వర్షం కురవడంతో ప్రజలు సేదతీరారు. నువ్వులు, పెసలు, మినుములు, చిరుధాన్యాలు పండించుకునేందుకు రైతులకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మండలంలో మెట్ట, పల్లపు ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సరుగుడు సాగు రైతులు మార్చి నెలలోనే భూమిని చదునుచేసి బోర్ల ఆధారంగా సరుగుడు మొక్కలు వేశారు. పశుగ్రాసానికి కూడా ఈ వర్షం ఉపయోగకరంగా మారడంతో పాడి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై చిరు వ్యాపారులు వర్షంతో ఇబ్బందులు పడ్డారు. పదో తరగతి పరీక్షలు వ్రాసి బయటకు వచ్చిన విద్యార్థులు వర్షంలో తడుస్తూ ఇంటి బాటపట్టారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం



అమీన్‌సాహెబ్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మలసాల భరత్‌కుమార్



ఉగ్గినపాలెంలో ఎంపీపీ కలగా లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



కశింకోటలో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్న మలసాల భరత్‌కుమార్ సతీమణి నివేదిత



శారదాకాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు



గాంధీనగరంలో మెయిన్‌రోడ్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి

అనకాపల్లి: పట్టణ, మండల పరిధిలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

- 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి గాంధీనగరం మెయిన్‌రోడ్డులో శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందిస్తామన్నారు. మోసపూరిత హామీలతో జతకట్టిన పార్టీలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమయిందన్నారు. ఆమె వెంట ఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏవీ రత్నకుమారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నడిశెట్టి మధు, కారుకుండి కన్నబాబు, బుద్ద పెంటారావు, కొణతాల లక్ష్మీ, రేబాక స్వామి తదితరులు పాల్గొన్నారు.
- శారదాకాలనీలో వైఎస్సార్‌సీపీ పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు, పార్టీజిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు కడిమిశెట్టి సతీష్‌లు ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు-1 ఉగ్గిన అప్పారావు మల్లిమణుగుల వారివీధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు.
- మండలంలోని మాకవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ నేతలు టి.దుర్గారావు, నమ్మి గోవింద, నాగులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- మేజర్ పంచాయతీ కొత్తూరులో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భీశెట్టి జగన్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కశింకోట: మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ముమ్మరం చేసింది. తన సొంత గ్రామం అమీన్‌సాహెబ్‌పేటలో అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ గడప గడపకూ వెళ్లి తనను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అవ్వ, తాతల పింఛన్ రూ.3 వేలకు పెంపు, రైతు భరోసా, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, పేదలకు ఇళ్ల స్థలాలు తదితర నవరత్నాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి స్థానికుడినైన తనను గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, మాజీ ఎంపీపీ మలసాల కాసులమ్మ(ధనమ్మ), భరత్‌కుమార్ సతీమణి నివేదిత, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, పార్టీ యువ నాయకుడు మలసాల కుమార్‌రాజా, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- కశింకోటలో మలసాల భరత్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ భార్య నివేదిత ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తన భర్తను గెలిపించి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, సర్పంచ్ మంత్రి జయరజని, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పెంటకోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
- ఉగ్గినపాలెంలో ఎంపీపీ కలగా లక్ష్మి, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడుల ఆధ్వర్యంలో ముందుగా నూకాంబిక అమ్మ వారికి పూజలు నిర్వహించి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు కర పత్రాలను పంపిణీ చేశారు.
- తాళ్లపాలెంలో భరత్‌కుమార్ విజయాన్ని కోరుతూ ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని, పార్టీ నాయకుడు లగిశెట్టి గణేష్ ఇంటింటా తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలని కోరారు. పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
- జెట్టపురెడ్డితునిలో సర్పంచ్ కోన అరుణ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోన నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు వైఎస్సార్ సీపీ విజయాన్ని కోరుతూ గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి కర పత్రాలను పంపిణీ చేశారు.

– కొత్తపల్లి, బుచ్చియ్యపేట, నూతలగుంటపాలెం, ఏనుగుతుని, వెదురుపర్తి, జమాదులపాలెం, బయ్యవరం తదితర గ్రామాల్లో కూడా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

- సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి
- ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల

అనకాపల్లి: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను దూరం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లాఅధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో స్థానిక రింగ్‌రోడ్డు శ్రీనివాస కల్యాణమండపంలో మంగళవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిపరుడని, పోలవరం నిధులను దోచుకున్నారని విమర్శించిన అమిత్‌షా, పవన్‌కల్యాణ్‌లు కలిసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. దేశంలో నేటి వరకూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, ఆ మూడు పార్టీలు ఓర్వలేక పొత్తులు పెట్టుకున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఒక్కరూపాయి అవినీతి లేకుండా డీబీటీ పద్ధతిలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ రెండు మాసాలు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి అనకాపల్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. రానున్న 20 రోజులు పట్టణ, మండలంలో ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని భరోసానిచ్చారు. స్థానిక కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీపై బురద జల్లేందుకు చేస్తున్న అసత్య ప్రచారాలను పార్టీశ్రేణులు ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో భరత్‌కుమార్‌ను గెలిపించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏవీ రత్నకుమారి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు-1 ఉగ్గిన అప్పారావు, నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పార్టీ జిల్లా వ్యాపార విభాగం అధ్యక్షుడు సతీష్, పార్టీ నాయకులు మద్దాల రమణబాబు, లట్టాల మురళీకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యం



వెంకుపాలెంలో సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

అనకాపల్లి: ఆరోగ్యకరమైన జీవనానికి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ఎంతగానో దోహదపడతాయని తుమ్మపాల శారద వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి ప్రతినిధి కోన అప్పారావు అన్నారు. మండలంలోని వెంకుపాలెం, కుంచంగి గ్రామాల్లో రాష్ట్ర జీవ వైవిధ్య మండలి సహకారంతో విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం సాగు పద్ధతులు, సేంద్రియ సాగుతో రైతుకు కలిగే లాభాలను వివరించారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న తరుణంలో సేంద్రియ వ్యవసాయం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సమకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు, ఐసీఆర్‌పీలు కృష్ణవేణి, హేమలత, రేవతి, లక్ష్మీమోహిని, వి.చక్రవర్తి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చుకల మనుగడతోనే జీవ వైవిధ్యం



పిచ్చుకల దినోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న హోమియో వైద్యుడు శశిధర్

అనకాపల్లి: పిచ్చుకలు మనిషికి దగ్గరగా ఉంటాయని, జీవావరణంలో పిచ్చుకలు కీలకమని ప్రస్తుతం మనం వాటికి దూరమవుతున్నామని ప్రముఖ హోమియో వైద్యుడు, సంఘ సేవకులు బి.శశిధర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రపంచ పిచ్చుకల దినోత్సవంలో భాగంగా కరపత్రాలను బుధవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఏటా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. జీవావరణ వ్యవస్థలో మనం ఒంటరిగా జీవించలేమని, పిచ్చుకలు అంతరించిపోతే మనకేంటి నష్టం? అనుకుంటే పొరపాటేనన్నారు. గ్రీన్‌క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ పిచ్చుకలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇంటి బయట పక్షులకు కొద్దిగా తిండి గింజలు, తాగునీరు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కె.గణేష్, దంతవైద్యురాలు అర్చన, క్లబ్ సభ్యులు సత్యనారాయణ, కర్రి హనుమంతరావు, బీరా వినోద్‌కుమార్, బేతాళం శేషసాయి, పి.సురేష్ కుమార్, బొడ్డేడ మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకమహాలక్ష్మి తీర్థమహోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

కశింకోట: మండలంలోని బయ్యవరంలో కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు జరిపారు. అధిక సంఖ్యలో ప్రజలు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకటసత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తి దంపతులు, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ గొల్లవిల్లి జయ పూలమాల వేసి అమ్మవారి చిత్ర పటాలను అందించి, వారిని సత్కరించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం ఘనంగా తీర్థ మహోత్సవం నిర్వహించారు.

శోభన్‌బాబుకు ఘన నివాళి



శోభన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ముగడ అప్పారావు

అనకాపల్లి: తెలుగు వారి అందాల నటుడు శోభన్‌బాబు 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక విజయరామరాజుపేటలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆలిండియా శోభన్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముగడ అప్పారావు మాట్లాడుతూ తెలుగు చలన చిత్రపరిశ్రమకు శోభన్‌బాబు చేసిన సేవలను కొనియాడారు. గ్రామ పెద్దలు పలకా రాము, ఆళ్ల శివరామసత్యనారాయణ, కొయిలాడ జగప్పారావు, పిట్ల రాజు, ఒమ్మిరాము తదితరులు పాల్గొన్నారు.